# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ ఆదివారం, 19 - అక్టోబర్ 2025 సంపుటి : 16 సంచిక : 81 పేజీలు 08 వెల : 6/-


## పాక్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ రేంజ్‌లోనే

### రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



**లక్నో :** పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ మిస్సైల్ రేంజ్‌లోనే ఉన్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇక ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. లక్నోలోని సరోజిని నగర్‌లో ఉన్న బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన రాజ్‌నాథ్ అక్కడ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ సైనిక బలగాలకు బ్రహ్మోస్ ఓ పిల్లర్‌లా మారిందన్నారు. ఇది దేశ విశ్వాస సామర్థ్యాన్ని పెంచిందన్నారు. కలలను నిజం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్‌లో తయారీ అయిన ఫస్ట్ బ్యాచ్ క్షిపణలకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ పచ్చజెండా ఊపారు.

మిగతా 8లో..

# ముగిసిన వైన్స్ టెండర్లు..!

- నల్లగొండ జిల్లాలో గతేడాదితో పోలిస్తే తగ్గుముఖం
- రూ. 3 లక్షల ఫీజుతో తగ్గిన దరఖాస్తులు
- సూర్యాపేట జిల్లాలో టెండర్ల వెనుక సిండికేట్..?
- గతంతో పోలిస్తే సగానికి తగ్గిన దరఖాస్తులు
- యాదాద్రి జిల్లాలో మద్యం దరఖాస్తులతో మస్తు ఆదాయం
- 2,647 దరఖాస్తులు, రూ.79 కోట్లకుపైగా ఆదాయం



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :** గతంతో పోలిస్తే ఈ సారి వైన్స్ టెండర్లు తగ్గాయి. టెండర్లు వేసేం దుకు ఈసారి వ్యాపారులు పెద్దగా అసక్తి చూ పకపోవటంతో గతంలో కంటే బాగా తక్కువ దరఖాస్తులు వచ్చాయి. ఈ నేపథ్యంలో శని వారం నాటికి మొత్తం

మిగతా 8లో..

# బీసీలపై జాతీయ పార్టీలది కపట ప్రేమ

### మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :** కాంగ్రెస్, బీజేపీలు బీసీలపై కపటి ప్రేమ కురిపిస్తున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. రిజర్వేషన్ల పెంపు పై ఢిల్లీలో కొట్లాడాల్సిన రెండు జాతీయ పార్టీలు బీసీలను మభ్యపెడుతూ గల్లీలో డ్రామాలు చేస్తున్నాయి.. బీసీలను అవమానిస్తున్నాయని ఆయన మండిపడ్డారు.బీజేపీ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంది. ఈ రెండు పార్టీలు మద్దతు ఇచ్చాక, బీసీ రిజర్వేషన్ల పెం పు ఆపే వారు ఎవరు? పార్లమెంట్‌లో బీజేపీకి 240 మంది ఎంపీలు, కాంగ్రెస్ పార్టీకి 99 ఎం పీల బలం ఉంది. రిజర్వేషన్ల బిల్లు పెంపును అడ్డుకునేది ఎవరు? ఆరుసార్లు జనాభా లెక్కింపు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏనాడు బీసీ గణన చేయలేదు. బీజేపీ అయితే ఏకంగా జనగణనను నాలుగేళ్లుగా వాయిదా

మిగతా 8లో..

# మూడు రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణ



- కేంద్ర, రాష్ట్ర పాలకులు దిగిరాక తప్పదు
- బంద్‌కు సహకరించిన వారికి కృతజ్ఞతలు
- ఎంపీ, బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :** 'తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం బీసీ బంద్ విజయ వంతమైంది. నగరాలు, పట్టణాలు సహా గ్రామాల్లోనూ సంపూర్ణంగా బంద్ పాటించారు. బంద్‌కు మద్దతుగా నిలిచిన అన్ని రాజకీయ పార్టీలు, కుల, విద్యార్థి, ప్రజా సంఘాలకు కృతజ్ఞతలు' అని ఎంపీ, బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య తెలిపారు. బీసీల ఆకాంక్షల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగిరాక తప్పదని, ఆ మేరకు పోరుబాటకు రెండు మూడు రోజుల్లో కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో శనివారం బీసీ సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ వీజీఆర్ నారగోని, కో–చైర్మన్ దాసు సురేశ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని జిల్లాల్లో ప్రజలు బంద్ సంపూర్ణంగా

మిగతా 8లో..

# తల్లిదండ్రులను పట్టించుకోకుంటే జీతంలో కోత

### సీఎం రేవంత్‌రెడ్డి

- ఉద్యోగం బాధ్యతే కాదు..భావోద్వేగం
- తెలంగాణ రైజింగ్ 2047లో భాగస్వాములు కండి
- మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలిచ్చాం
- గూప్-2 విజేతలకు ఉద్యోగ నియామక పత్రాల అందజేత



**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :** "ఉద్యోగం బాధ్యత మాత్రమే కాదు.. భావోద్వేగం..నేడు నియామక పత్రాలు అందుకుంటున్న మీరంతా ఇక నుంచి రాష్ట్ర ప్రభుత్వ అధికారులు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ముందుకు నడిపించండి. మూడు ట్రిలియన్ల ఆర్థిక లక్ష్యాన్ని ఛేదించే యత్నంలో భాగస్వాములు కండి. అప్పుడు నేనున్నా లేకున్నా మీరంతా ఉంటారు. సర్కార్ నిర్ణయాలకనుగుణం గా నిబద్ధతతో పని చేయండి" అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని శిల్ప కళావేదికలో గ్రూప్–2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు ఆయన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.."ఈ వేదికను పంచుకుంటున్న మీరందరూ ఒకప్పుడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని పోరాటం చేసిన వారే. నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన పోరాటంలో ఎందరో అమరులయ్యారు. శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి, ఈషాన్‌రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థుల ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రం సాకారమైంది. యూనివర్సిటీల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. ఆనాటి రాజకీయ పార్టీల నాయకులు.. నీళ్లు, నిధులు, నియామకాల నినాదాలను, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకొని పదేండ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారు. కానీ, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. 15 సంవత్సరాల పాటు గ్రూప్–1 నియామకాలను చేపట్టలేదు. తాము అధికారం చేపట్టిన వెంటనే టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలిచ్చాం. త్వరలో గ్రూప్–3, గ్రూప్–4 ఉద్యోగాలను భర్తీ చేస్తాం" అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పోరాటాలు, బలిదానాలతో సిద్ధించిన తెలంగాణ ఆకాంక్షలను గత ప్రభుత్వం సొమ్ము చేసుకుందని విమర్శించారు. "వాళ్ల కుటుంబ సభ్యులు, బంధు వర్గాన్ని ధనవంతుల్ని చేయటం కోసమే పాలన సాగింది. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం..కూలేశ్వరం అయ్యి ఉండేది కాదు. రూ.లక్ష కోట్లతో కట్టిన ప్రాజెక్టు మూడేండ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదు. ఫామ్‌హౌస్‌లో ఎకరా పంటపై రూ.కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారు. ఎకరాపై రూ.కోటి ఆదాయం వచ్చే విద్యను యువత, ప్రజలకు ఎందుకు చెప్పలేదు. తమ అవసరం కోసం ఏదైనా చెప్పడం వారికే చెల్లింది" అని సీఎం విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నేను ఈ స్థాయిలో ఉన్నానంటే మీ ఆశీర్వాదాలే కారణమని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. "రూ.3 కోట్లు తీసుకుని గ్రూప్–1 ఉద్యోగం ఇచ్చారని గత పాలకులు ఆరోపణలు చేశారు. పేదింటి బిడ్డలు రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగం కొనగలరా? కష్టపడి చదివిన వారిని అవమానించేలా మాట్లాడారు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని విమర్శలు వచ్చినా ప్రభుత్వం చిత్త శుద్ధితో ముందుకు పోతుందని స్పష్టం చేశారు. 30 ఏండ్ల ఎస్సీ వర్గీకరణ పోరాటానికి ముగింపు పలికామన్నారు. దేశంలోనే మొదటి సారిగా కులగణన చేయడంతో% % జనగణనతో పాటు కులగణన చేసేలా కేంద్రానికి తప్పనిసరి పరిస్థితి కల్పించామని అన్నారు. "కొత్తగా ఉద్యోగంలో చేరిన మీరందరూ తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కండి. మీరు, మేము వేరు కాదు.. మీరే మేము.. మేమే మీరు. చీకటి రోజులు పోవాలి.. నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని గ్రూప్ 1 విషయంలో సమస్యలన్నింటినీ ఎదుర్కొని నియామక పత్రాలు అందజేశాం.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసై, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా షీ టీం సభ్యులు తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహంలో జిల్లా షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ, ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించేది షీ టీం కర్తవ్యం అని తెలిపారు. యువత చేడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అదేవిధంగా సైబర్ నేరాల గురించి వివరించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించి వచ్చిన షీ టీం నెంబర్ 6303923700 ను సంప్రదించాలని కోరారు. అలాగే అత్యవసర సమయంలో డయల్ 100 కి ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు శ్రవణ్, జ్యోతి,శ్రీలత, దివ్య, వసతి గృహం సంక్షేమ అధికారి కుమారస్వామి , విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనం కొరకే కపాస్ కిసాన్ యాప్

### చెన్నూరు ఏడిఏ బానోత్ ప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-



కేంద్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసమే కపాస్ కిసాన్ యాప్ ను ప్రవేశపెట్టిందని, ఈ యాప్ వినియోగంపై రైతులు అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ శాఖ చెన్నూరు ఏడిఏ బానోత్ ప్రసాద్ సూచించారు. శనివారం కపాస్ కిసాన్ యాప్ పై మండలం లోని అందుగులపేట, సారంగపల్లి గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడిఏ బానోత్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ, పత్తి రైతులు సీసీఐ లో పత్తి అమ్మడానికి గతంలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఈ కపాస్ కిసాన్ అనే యాప్ ను తీసుకురావడం జరిగిందని, ఈ యాప్ ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. ఈ యాప్ లో ఫార్మర్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్, నిజ అమ్మకము అను మూడు దశల్లో ఈ యాప్ ను ఉపయోగించుకోవాలన్నారు. మొదటి దశ అయిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వ్యవసాయ శాఖ క్రాప్ బుకింగ్లో పంటల వివరాలు నమోదు చేయడంతో పూర్తి అయిందన్నారు. రెండో దశ అయిన స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్లే స్టోర్ లో ఈ యాప్ డౌన్లోడ్ చేసుకొని, సమయము, తేదీ స్లాట్ బుక్ చేసుకొని, మండల పరిధిలోని రైతులకు కేటాయించబడిన సిసిఐ కేంద్రాలలో పత్తి అమ్మకము చేయవచ్చునని వివరించారు. ఈ స్లాట్ బుకింగ్ సమయంలో రైతులు పట్టాదారు పాసు పుస్తకంతో లింకు ఉన్న మొబైల్ నెంబర్ కి ఓటిపి వస్తుందని, ఈ ఓటిపి నమోదు చేయడంతో స్లాట్ బుక్ పూర్తి అవుతుందని తెలిపారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకంతో లింకు ఉన్న మొబైల్ నెంబర్లలో మార్పులు చేర్పులు ఉన్నట్లయితే వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద ఏఈఓ లాగర్ ఆప్ యందు మార్పులు చేర్పులకు అవకాశం ఉందని, ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదే విధంగా వరి కోతలను పూర్తిగా ఆరిన తర్వాత వరి కోతలను చేపట్టాలని, హార్వెస్టర్ బ్లోయర్ ఆన్ చేయాలని, పంక వేగం 18 నుంచి 20 ఆర్పియం మధ్య ఉంచాలని, ఈ విధంగా చేయడంతో నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావడానికి అవకాశం కలుగుతుందని, దీంతో కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు ఉండవని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, సైండ్ల కనకరాజు, ఆయా గ్రామాల రైతులు రాచకొండ కమల మనోహర్ రావు, ఫిరోజ్, బండి మహేందర్, కాసర్ల ప్రశాంత్, మహేందర్, గుడి మహిపాల్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మనకిచ్చిన మాట నిలబెట్టుకోలే..



### ఇక మంత్రుల ఇండ్లు ముట్టడించడానికి సిద్ధమవుదాం.

### కల్లు గీత కార్మిక సంఘం నాయకులు

### మరిపెడ మండల నూతన కమిటీ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్తా మరిపెడ

మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ పంక్షన్ హాల్లో జరిగిన KGKS మరిపెడ మండల మహాసభలో జిల్లా అధ్యక్షులు కార్యదర్శి సమక్షంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది మండల అధ్యక్షులుగా ఈరాగని శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా గాదెగాని నాగన్న ప్రధాన కార్యదర్శిగా మొగుళ్ల యాకన్న సహాయ కార్యదర్శిగా బొడపట్ల రాజశేఖర్ సోషల్ మీడియా కన్వీనర్ గా తండ సతీష్ ను నియమించారు ఈ సందర్భంగా యమగాని వెంకన్న మాట్లాడుతూ గీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రికి, మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు అనేక సార్లు వినతి పత్రాలు ఇచ్చాము, ఎక్స్గ్రేషియా బాధితులే స్వయంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరాహార దీక్షలు చేశారు అయినా ప్రభుత్వానికి సోయి కూడా లేదు. ఇక ఓపిక నశించింది మంత్రుల ఇండ్లు ముట్టడించడానికి సిద్ధమవుదాం.బ్రతుకుతెరువు కోసం ప్రమాదకరమైనప్పటికీ గీత కార్మికులు తాడి చెట్లు ఎక్కుతున్నారు. ఇంటికి పెద్దదిక్కు చనిపోతే కుటుంబం ఆగమైపోతుంది. శాశ్వత వికలాంగులైతే కుటుంబం మొత్తం నరకయాతన అనుభవిస్తున్నారు.వీరికి ఇస్తామన్న ఎక్స్గ్రేషియా ఏండ్ల తరబడి పెండింగ్ లో పెడుతున్నారు. ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు వృత్తి చేసే వారందరికీ తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు దేశీయ వస్తువులనే వాడండని ప్రధాని మోడీ గారు చెబుతున్నారు. పక్కా ఆర్గానిక్, ప్రకృతి పానీయం నీరా మరియు కల్లును ఎందుకు ప్రోత్సహించడం లేదు ?. ఇన్ని ఏండ్ల లో కేంద్ర సర్కార్ ఒక్క పథకమైనా గీత కార్మికుల సంక్షేమానికి ప్రవేశపెట్టింద తామే తగ్గించి ప్రజలు పండుగ చేసుకొండి అని ప్రధాని అంటున్నారు వృత్తిని ఆధునీకరణ చేసి నిరా తాటి ఈత ఉత్పత్తులను ప్రోత్సహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు

## డిసిసి అధ్యక్ష బరిలో రామ్ శెట్టి నరేందర్

### పరిశీలకుల ఇంటర్వ్యూకు హాజరు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష (డిసిసి) పదవికి జిల్లాకు చెందిన ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు, ఎన్ఎస్యూఐ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు, యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి రాంశెట్టి నరేందర్ దరఖాస్తు చేసుకొని, అధ్యక్ష బరిలో నిలిచారు. డిసిసి అధ్యక్షుని ఎంపిక ప్రక్రియలో భాగంగా జిల్లాకు విచ్చేసిన ఏఐసిసి పరిశీలకులు డాక్టర్ నరేష్ కుమార్, వారి బృందానికి ఈ మేరకు తన దరఖాస్తును అందజేసి, శనివారం నిర్వహించిన ఇంటర్వ్యూకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ కొరకు అహర్నిశలు కృషి చేశానని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా నిరంతరం పార్టీలోనే ఉంటూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాలకు విస్తృతంగా సేవలు అందించానని వివరించారు. డిసిసి అధ్యక్షునిగా అధిష్టానం తనకు అవకాశం కల్పిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ మండలానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అన్ని పార్టీల నాయకులు మండలంలోని ఆదిల్ పేట గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు స్టేను నిరసిస్తూ శనివారం నిర్వహించిన రాష్ట్రవ్యాప్త బంద్ మండలంలో విజయవంతమైంది. ఈసందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బంద్ విజయవంతానికి సహకరించిన ప్రజలకు, వ్యాపార, వాణిజ్య సంస్థలకు, విద్యాసంస్థలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందస్తు టీకాలతో గాలికుంటు వ్యాధి నివారణ

### పశు వైద్యాధికారి తిరుపతి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-

ముందస్తు టీకాలు వేయడంతో పశువులు గాలికుంటు వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవచ్చునని మండల పశు వైద్యాధికారి డాక్టర్ తిరుపతి తెలిపారు.మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పాడి రైతులకు గాలి కుంటు వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ, పశువులకు గాలి కుంట వ్యాధి నిర్మూలనకు టీకాలు 6 నెలలు నిండిన దూడ నుండి అన్ని ఆవులకు, గేదెలకు వేయించాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండలంలోని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలోని ఆవులకు, గేదెలకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈకార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారి

## బీసీలకు 42% రిజర్వేన్లు బిల్లు పెట్టి ఆమోదింప చేయాలి

### మరిపెడ మండల కేంద్రంలో బంద్ ప్రశాంతం




టైమ్స్ ఆఫ్ వార్త - మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి పార్లమెంట్లో బిల్లు పెట్టాలని, బిజెపి ద్వ0ద వైఖరి వీడాలి అని, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గంధసిరి అంబరీష, కొండం దశరథ, బానోతు రామ్ లాల్, సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అల్వాల వీరయ్య, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండ గాని వేణు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, శనివారం రోజున స్థానిక %=డదీ% గెస్ట్ హౌస్ సెంటర్లో, రాస్తారోకో, బందు ధర్నా నిర్వహించారు, అనంతరం ఈ రాస్తారోకోను ఉద్దేశించి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో, బిజెపి వ్యవహరిస్తున్న విధానం బీసీలకు అనుకూలంగా లేదని విమర్శించారు, ఒకవైపు రాష్ట్రంలో బీసీ బందుకు మద్దతు తెలుపుతూ, మరొకవైపు రిజర్వేషన్లను పార్లమెంట్లో బిల్లు పెట్టకుండా అడ్డుపడుతుందని బిజెపిని సూటిగా ప్రశ్నించారు, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ద్వంద విధానాన్ని విడనాడాలి, ఆల్రెడీ 3 నెలల క్రితమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కి బిల్లు పంపింది, ఆయన గవర్నరు దాన్ని ఆమోదించలేదు, కేంద్రానికి బిల్లు పంపలేదు, తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నికైన 8 మంది బిజెపి ఎంపీలు మాట్లాడకుండా, బీసీల మీద సావితి ప్రేమ వల్కపోస్తూ బీసీలను మోసం చేస్తుందని మండిపడ్డారు, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే 42% బీసీ బిల్లు పార్లమెంట్లో ఆమోదింప చేయాలి, లేనిపక్షంలో, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని బీసీ సంఘాలను, అన్ని రాజకీయ పార్టీల్ని కలుపుకొని, ఒక మహా ఉద్యమం లాగా నడిపి బిజెపి ఆమోదింప చేసే వరకు ఉద్యమం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని మరోసారి హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ సెక్రటరీ షేక్ తాజుద్దీన్, గంధసిరి కృష్ణమూర్తి, సిపిఐ ఎం మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, బాణాల రాజన్న, బోడపాట్ల రాజశేఖర్, కందాల రమేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు రషీద్,బీసీ సంగం మండల నాయకులు రాంపల్లి అబ్బయ్య దేవరశెట్టి లక్ష్మీ నారాయణ, అక్కినపల్లి సాయికుమార్, గంధసిరి కృష్ణమూర్తి, గుండె గాని సుందర్, గుండ గాని నరేష్, వినయ్, సోమ గాని సాయి, గుండగాని రంగనాథ్, ఎండి సాదిక్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి/మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

చెన్నూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాల్క సుమన్ జన్మదిన వేడుకలు శనివారం చెన్నూరు, మందమర్రి పట్టణాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజారమేష్ ఆధ్వర్యంలో చెన్నూర్ పట్టణం లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పట్టణంలోని దర్గాలో కార్యకర్తలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తదనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్ లకు పండ్లు పంపిణీ చేశారు.సాయి అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్న ప్రసాదంమ వితరణ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బాల్క సుమన్ ఆరోగ్యంగా ఉండాలని, ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, రాబోయే రోజుల్లో బాల్క సుమన్ ఉన్నత పదవులని అలంకరించాలని ఆయన కోరారు. పార్టీ గెలుపు కోసం నిరంతరం సైనికులుగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్, మహిళా నాయకురాలు, పాల్గొన్నారు.

### మందమర్రిలో ...

పట్టణంలోని పాత బస్టాండ్ జయశంకర్ సార్ చౌరస్తాలో పెద్దపల్లి మాజీ ఎంపీ,చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి, మిఠాయి పంచి పెట్టి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాస్, టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో బాల్క సుమన్ ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎండి అబ్బాస్, కొంగల తిరుపతి రెడ్డి, బోరిగం వెంకటేష్, తోట సురేందర్,బట్టు రాజ్ కుమార్, కనకం రవీందర్ , పల్లె నర్సింహులు, మంతెన సుమన్, ముల్కల్ల రమేష్, అందే శ్రీకాంత్,సీపెల్లి సాగర్ బిఆర్ఎస్ పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, టీబీజీకేఎస్ నేతలు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ప్రశాంతంగా బంద్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ బంద్ బాన్సువాడ పట్టణంలో శనివారం నాడు ప్రశాంతంగా కొనసాగింది. దీంతో షాపింగ్ కాంప్లెక్స్ లు, విద్యాసంస్థలు, పెట్రోల్ బంకులు, స్వచ్ఛందంగా మూత పడ్డాయి. ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించేంత వరకు పోరాడుతామని అఖిలపక్ష నేతలు స్పష్టం చేశారు. రిజర్వేషన్ ఇచ్చేంత వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించవద్దని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్య క్రమంలో అఖిలపక్ష నాయకులు, బీసీ సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-** నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాల యాల భవన సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులు, ఆస్తి పన్నులు వసూలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని అర్హులైన నిరుపేదలకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. లబ్ధిదారులకు మంజూరు కాబడి పనులు ప్రారంభం కానీ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా ప్రారంభించేలా చూడాలని, బేస్మెంట్, లెంటల్, స్లాబ్ ల స్థాయిలవారీగా జరిగిన నిర్మాణ పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు ఫోటోలను పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. వివిధ కారణాలతో నిలుపుదల జరిగిన లబ్ధిదారుల వివరాలతో జాబితా రూపొందించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేయాలని, మున్సిపల్ ఆదాయాన్ని పెంపొందించాలని, ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపాలిటీలకు సంబంధించి అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కరించాలని సూచించారు. మున్సిపాలిటీల పరిధిలో అనధికార నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మురుగు కాలువల నిర్మాణాలలో సామాజిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. పారిశుధ్య నిర్వహణపై అధికారులు శ్రద్ధ వహించాలని, నివాస ప్రాంతాలు, మురుగు కాలువలు, అంతర్గత రహదారులపై ఎప్పటికప్పుడు చెత్తను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించేలా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్ మోహన్ రావు, గృహ నిర్మాణ శాఖ పిడి బన్సీలాల్, గృహ నిర్మాణ శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీసీలకు న్యాయం జరిగే వరకు ఉద్యమిస్తాం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వీటిపై బిజెపి వైఖరిని నిరసిస్తూ పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న బంద్ లో భాగంగా పాత బస్టాండ్ సెంటర్ వద్ద. అన్ని పార్టీల అధ్వర్యంలో బంద్ నిర్వహించి, అనంతరం రాస్తారోకో.....బీసీలకు న్యాయం జరిగే వరకు ఉద్యమిస్తాం. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గౌడ యువజన అధ్యక్షులు పంది రాజు మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరిగే వరకూ తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## లక్కీడ్రా పద్ధతిన గురుకుల పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక


**జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని గురుకుల పాఠశాలలలో ఖాళీగా ఉన్న సీట్లను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లక్కీ డ్రా పద్ధతిన ఎంపిక చేసి, భర్తీ చేయడం జరిగిందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లాలోని గురుకుల బాలికల పాఠశాలలలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు 74 సీట్లు ఖాళీగా ఉండగా 37 సీట్లను భర్తీ చేయడం జరిగిందని, బాలుర గురుకుల పాఠశాలలలో 89 సీట్లు ఖాళీగా ఉండగా 38 సీట్లను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 3 సార్లు పరీక్ష రాత పద్ధతిలో ఎంపిక చేయడం జరిగిందని, చివరిగా సీట్ల భర్తీకి అవకాశం కల్పించడం జరిగిందన్నారు.సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్‌కి మద్దతుగా బంద్ సంపూర్ణం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బీసీలకు స్థానిక సంస్థల ఎలక్షన్లలో పూర్తి న్యాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్రవ్యాప్త బంద్ శనివారం భిక్కనూర్ గ్రామంలో కొనసాగింది. ఈ బంద్‌కు విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు, వివిధ సామాజిక సంస్థలు గట్టిగా మద్దతు ప్రకటించాయి. బీసీ రిజర్వేషన్ల మద్దతుగా బస్సులు, ఆటోలు నిలిపివేయబడినవి. పలు విద్యా సంస్థలు మూసివేయబడ్డాయి. షాపులు, మార్కెట్లు స్వచ్ఛందంగా మూసుకుపోయాయి.బీసీ సంఘాల నేతలు మాట్లాడుతూ, “మాకు మా హక్కులు కావాలి ఇచ్చినటువంటి రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాలి. బీసీ వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి,” అని డిమాండ్ చేశారు.మా గళం వినకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.బంద్ సందర్భంగా ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడకుండా అప్రమత్తంగా ఉన్నారు.

## బీసీ బంద్‌లో పాల్గొన్న ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్



టైమ్స్ ఆఫ్ వార్త ౨- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద 42% బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకుని కేంద్ర ప్రభుత్వం నుండి మద్దతు లేకపోవడం పట్ల నిరసనగా బీసీ నేతల బంద్ పిలుపుకు మద్దతుగా శనివారం నాడు బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర బంద్ లో పాల్గొన్న రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ రాష్ట్ర బంద్ లో బాన్సువాడ పట్టణ, గ్రామీణ మండల కాంగ్రెస్ పార్టీనాయకులు,ప్రజాప్రతినిధులు, బిసి నాయకులు, పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బిజెపి కుట్రలు బిజెపి





**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

దురహంకార, అగ్రకుల పక్షపాతి బిజెపి పార్టీ బీసీ రిజర్వేషన్లను రద్దు చేసే కుట్రలు చేస్తుందని, దీనిని వ్యతిరేకిస్తూ శనివారం బీసీ సంఘాలు నిర్వహించిన బీసీ బంద్ కు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఏఐటీయూసీ, సింగరేణి బిసి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. బిసి బంద్ కు మద్దతుగా శనివారం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో ఏఐటియుసి, బీసీ సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి, బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ, గతంలో నేషనల్ ఫ్రెండ్ ప్రభుత్వం ఓబిసి రిజర్వేషన్లపై వేసిన మండల కమిటీ సిఫార్సులను అమలు చేయాలనే నిర్ణయాన్ని బిజెపి గట్టిగా వ్యతిరేకించిందని గుర్తు చేశారు. బీసీ గుర్తింపును తిరస్కరించడం, కుల ఆధారిత రిజర్వేషన్లు వ్యతిరేకించడం లాంటి సంఘ పరివార్ ఆదేశాలను బిజెపి తూచా తప్పకుండా పాటిస్తుందని ఆరోపించారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పై బిజెపి ద్వంద వైఖరిని ప్రదర్శిస్తుందని తెలిపారు.రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఆర్డినెన్స్ ను గవర్నర్ ఆమోదించకపోవడం బిజెపి కుట్రలో భాగమేనని ఆరోపించారు.రాజ్యాంగ సవరణ చేసి,9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేర్చి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు సహకరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటిసి బీసీ సంఘాల నాయకులు ముల్కలపల్లి వెంకటేశ్వర్లు,పెద్దపల్లి బానయ్య,ఎగ్గేటి రాజేశ్వరరావు,సిహెచ్చి శర్మ,పారిపల్లి రాజేశం తోట వెంకటస్వామి,పొన్నం శ్రీనివాస్,ఆంటోనీ దినేష్,రావు కొండల్ రావులు పాల్గొన్నారు.కేకే 5 గని పై... బీసీ రిజర్వేషన్లకై నిర్వహిస్తున్న బీసీ ఉద్యమానికి మద్దతుగా శనివారం ఏరియాలోని కేకే 5 గని పై బీసీ జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో నల్ల బ్యాగులు ధరించి నిరసన తెలుపుతూ అనంతరం గని మేనేజర్ శంభునాథ్ పాండే కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ నేతలు మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, దాని కొరకు జరిగే పోరాటంలో సింగరేణి కార్మికుల పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, ఐఎన్టియుసి నాయకులు మిట్ట సూర్యనారాయణ, బీసీ సంఘం నేతలు పాల్గొన్నారు.

# హెచ్ఐవి నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా హెచ్ఐవి నియంత్రణ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. ప్రజలకు వ్యాధి పట్ల ఉన్న అపోహలు, అనుమానాలను తొలగించి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షను రూపుమాపేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య ఉపకేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని పరీక్షలతో పాటు హెచ్ఐవి, ఎస్టిఐ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. యువత హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి నియంత్రణలో భాగస్వాములై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంఓ వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ నామ్ దేవ్, వైద్యాధికారులు, ఐసిటిసి కౌన్సిలర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.




## గ్రీన్ వుడ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

మండలంలోని తిమ్మాపూర్ లో గల గ్రీన్ వుడ్ సిబిఎస్ఇ పాఠశాలలో శనివారం ముందస్తు దీపావళి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయులు ముగ్గులు వేసి, దీపాలను అలంకరణ చేసి, లక్ష్మీ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు టపాసులు కాల్చి, సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ చంద్రమోహన్ మాట్లాడుతూ,విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించడానికి దీపావళి పండుగ సంబరాలు నిర్వహించామని తెలిపారు. దీపావళి పండుగ సంబరాల్లో బాణాసంచాలు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీపావళి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ నరకాసురుడు అనే రాక్షసుడు వధించబడిన సందర్భంగా ఆనందంతో ప్రజలు ఈ పండుగను జరుపుకుంటారని వివరించారు. లక్ష్మీదేవిని పూజించి, ఇంటిని ముఖ్యంగా ప్రవేశ ద్వారాలను రంగురంగుల ముగ్గులు, దీపాలతో అలంకరిస్తారని, బాణపంచా కాల్చి, సంబరాలు జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పాఠశాల విద్యార్థులకు,ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ భరద్వాజు నాయుడు, ఏజియం పవన్ కుమార్ లు అభినందిస్తూ, అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్, తిరుపతి, పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో బీసీ బంద్ విజయవంతం



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ ఐకాస పిలుపుమేరకు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గారి ఆదేశానుసారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బీసీ బంద్ విజయవంతం చేయడం జరిగింది. అనంతరం పాఠశాలలు, కళాశాలలు బంద్ చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా 42శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించి ఇచ్చిన మాటను ప్రభుత్వాలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్ తునికి సాయిలు మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీను, తడకమల్ల రవికుమార్ పోలేపాక పరమేష్ సోమన్న చంద్రయ్య గోపగాని వెంకన్న ఉప్పుల నాగమల్లు నల్లబెల్లి వెంకటేష్ పెరుమల్ల రమేష్ సాయి కిరణ్ మల్లికార్జున్ బోయిన భాస్కర్ ప్రసన్న లతీఫ్ శివ అశోక్ పాషా సమీర్ గోపి పవన్ బాలకృష్ణ మధు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

టైమ్స్ ఆఫ్ వార్త since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం, 19-10-2025
4

# బిసి బంద్ విజయవంతం

## స్వయంగా మద్దతు తెలపిన మంత్రి వివేక్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి/మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్తంగా బంద్ పిలుపు పట్టణంలో, జిల్లాలో శనివారం విజయవంతం అయ్యింది. వర్తక, వాణిజ్య సంస్థలు, స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని, బీసీ ఉద్యమానికి మద్దతు తెలియజేశారు. పెట్రోల్ బంకులు, బ్యాంకులు బంద్ లో పాల్గొనగా, విద్యాసంస్థలు ముందస్తుగా సెలవులు ప్రకటించాయి. బిసి బంద్ సందర్భంగా జనజీవనం పూర్తిగా స్తంభించి పోయింది. బీసీ బంద్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## స్వయంగా మద్దతు తెలపిన మంత్రి వివేక్

బిసి జేఏసీ రాష్ట్ర వ్యాప్త బంద్ పిలుపుకు రాష్ట్ర కార్మిక, గనుల, ఉపాధి కల్పన శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి స్వయంగా మద్దతు తెలియజేశారు. మందమర్రి రామకృష్ణాపూర్ పట్టణాలలో బంద్ ను కాంగ్రెస్, బీసీ సంఘాల నేతలు, మద్దతు దారులతో కలిసి స్వయంగా పర్యవేక్షించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించి, అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని ఆరోపించారు. రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం, రాహుల్ గాంధీ, రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు




స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ, జీవో జారీ చేయగా, బీసీ రిజర్వేషన్లు క్రెడిట్ మొత్తం కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీకి వస్తుందని దురుద్దేశ్యంతో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు అడ్డు తగులుతున్నాయని ఆరోపించారు. వెంటనే రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు చేసేలా బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం నుండి అఖిలపక్షం నేతలతో కలిసి రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని కలుస్తామని పదేపదే లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేసిన కేంద్రం నుంచి అనుమతి ఇవ్వలేదని తెలిపారు. బిసి లకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉందని, అక్టోబర్ 23న జరగనున్న క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. బీసీ బిల్లును పార్లమెంట్ ఆమోదించాల్సిన బాధ్యత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఉందని, తమిళనాడు తరహాలో బీసీ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. అనంతరం బీసీ సంఘాల నాయకులు సకినాల శంకర్, కొండిళ్ల శ్రీనివాస్, పోలు శ్రీనివాస్, ముడారపు శేఖర్, నేరెళ్ల వెంకటేష్ లు మాట్లాడుతూ, బంద్ లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి వివేక్ కు పట్టణంలోని అన్ని కుల సంఘాలకు, రాజకీయ పార్టీలకు, మీడియా మిత్రులకు, వ్యాపార, వర్తక, విద్యా సంస్థలకు, యాజమాన్యాలకు, అన్ని వర్గాల ప్రజలకు ప్రత్యేక



ధన్యవాదాలు తెలియజేశారు. అందరి సహకారంతో బీసీలకు న్యాయంగా రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాడుతామని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలనే కాకుండా విద్య, ఉద్యోగాలు, చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యే వరకు విశ్రమించమని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లు స్థానిక సంస్థ ఎన్నికలకే పరిమితం కాకుండా పాటు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీ రాజ్యాధికారం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల కుదిరే అంజయ్య, బత్తుల సతీష్, బేర వేణు గోపాల్, రాయబారపు కిరణ్, తడిగొప్పుల రవి రాజా, మడ్డి వేణుగోపాల్, పెద్దపల్లి సత్యనారాయణ, చిలగాని సుదర్శన్, పారుపల్లి శివరామకృష్ణ, జమల్పూరి నర్సోజి, దేవరనేని ప్రభాకర్, కడలి శ్రీనివాస్, ఎండి కలీం, హుస్సేన్, గట్ల సారంగపాణి, రామసాని శేఖర్, రాయబారపు వెంకన్న, ఓద్దేం సాగర్, శంకర్, చెప్యాల రమేష్, మహారాజుల సంపత్, జమల్పూరి సత్యనారాయణ, క్రాంతి, పోలు కుమార్, మునిశెట్టి సత్యనారాయణ, పోలు సంపత్, శ్రావణ్, పిట్టల కుమార్, అనిల్, ఎంఆర్పిఎస్ నాయకులు జీడి సారంగం, వివిధ కుల హ,ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అఖిలపక్షాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం



టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో బంధు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన 42% రిజర్వేషన్ కేంద్రంలో అమలు చేయకపోతే దేశవ్యాప్తంగా పోరాటాలు చేస్తూ వచ్చే ఎన్నికల్లో అధికారంలో ఉన్న పార్టీలకు గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు ఏకలక్ష్మి, మండల కమిటీ సభ్యులు శిగ వెంకన్న, కొమ్ము విజయకుమార్, శిగ రవి కుమార్, సిగ శ్రీను, పగిడిమర్రి శేఖర్, అవిలయ్య, ఈదురు వీర పాపయ్య, పోలబోయిన కిరణ్ అఖిలపక్షాలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా టీజీవీబీ ఆధ్వర్యంలో బంద్




టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలో బీసీ రిజర్వేషంకి మద్దతుగా టీజీవీబీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగింది భాగంగా పాఠశాలలను బంద్ పెట్టడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో టీజీవీపి కార్యకర్తలు సంజయ్, భరత్ ,సమీర్ ,అబ్బాస్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవ సమితి బీసీ బంద్‌కు మద్దతు

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్



కామారెడ్డి లో నిర్వహించిన బీసీ బందుకు డాక్టర్ ,బి ఆర్ అంబేద్కర్ సేవాసమితి ఇంటర్నేసినల్ ఆధ్వర్యంలో మద్దతు తెలియజేయడం జరిగింది. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ద్యమని భూపతి ,మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెండున్నర కోట్ల జనాభా ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్ కలిపిస్తాం అంటూ చేపిన వాగ్దాన్నని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి .అని ప్రభుత్వాన్ని అంబేద్కర్ సేవ సమితి ఇంటరనేషనల్ తరుపున డిమాండ్ చేస్తున్నం ఇట్టి బీసీల బందుకు అన్నీ అని రాజకీయ పార్టీలు మరియు కుల సంఘాలు ప్రజా సంఘాలు మద్దతు తెలుపుతున్నపుడు బీసీ సంఘాల పోరాట%శీ% ఇంకా ఎవరి పైన అని ప్రశ్నిస్తున్నాం ఇకనైనా బీసీలకు అన్యాయం జరుగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అని తెలియజేసారు ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ సేవాసమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ద్యమని భూపతి, ఉపాధ్యక్షులు నడిమిదొడ్డి ముత్యం, ప్రధాన కార్యదర్శి సెర్పల్లి కృష్ణ ,శ్రీనివాస్ ,తదితరులు పాల్గొని మద్దతు ఇచ్చారు.మంలో టీజీవీపి కార్యకర్తలు సంజయ్, భరత్ ,సమీర్ ,అబ్బాస్ పాల్గొన్నారు.

## బీసీ బంద్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త ~- బాన్సువాడ:

బీసీలకు మద్దతుగా 42% రిజర్వేషన్ కోసం శనివారం నాడు బీసీ జేఏసీ తలపెట్టిన బంద్‌కు మద్దతునిస్తూ నియోజకవర్గం లో బాన్స్వాడ లో, నస్రుల్లాబాద్, వర్ని, చందూర్, మోస్రా మండలల్లో పర్యటిచి బందుకు మద్దతునిచ్చిన మాజీ శాసనసభ్యులు, ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి. ఏనుగు రవీందర్ రెడ్డి సూచనల మేరకు బీర్కూర్ మండల్, పోతంగల్ మండల్, కోటగిరి మండల్, రుద్రూర్ మండల్ నాయకులు బందులో పాల్గొనడం జరిగింది.

## షేక్ ఖాజా పటేల్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని ఇస్లాంపూర కాలనీ కి చెందిన షేక్ ఖాజా పటేల్ కూతురు పెళ్లికి అనివార్య కారణం వలన శుక్రవారం రాకపోవడం జరిగింది. శనివారం నాడు ఉదయం ఖాజా పటేల్ స్వగృహంలో వెళ్లి శుభాకాంక్షలు తెలపిన మాజీ ఎమ్మెల్యే, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి.ఖాజా పటేల్ మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డికి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించడం జరిగింది.వారితో కలిసి పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి గణేష్, మాజీ వార్డు సభ్యులు లాయక్ ,అంబర్ సింగ్, రహీం, మొహమ్మద్ పటేల్, నాయకులు,కార్యకర్తలు. పాల్గొన్నారు.

## బీసీ బంద్‌కు సహకరించని నిజాంసాగర్ పోలీసులు!



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ:

బీసీ బందుకు సహకరించని నిజాంసాగర్ పోలీసులు బందును ఆసరాగా తీసుకొని రోడ్డుపై ప్రయాణికులను,ద్విచక్ర వాహనములను ఆపి హెల్మెట్ లేదని, నీ బండిపై ఫైన్ ఉన్నదని, హెల్మెట్ ధరించిన వారికి సైతం మీ బండిపై చాలానా పైసలు కట్టమని, మహిళలు బండి పై ఉన్నాను నువ్వు వదలండి అని కాళ్ళ ఏళ్ల బతిమిలాడిన గంటల తరబడి మైలా కానిస్టేబుల్ లేకుండా మహిళలను రోడ్డుపై ఆపడం ఎంతవరకు సమంజసం. ఈ విధంగా రోడ్డుపై ఆపడం వల్ల అటు బస్సులు లేక ఆటోలు లేక పోలీసులు ద్విచక్ర వాహనములను ఆపడంతో డోకానకు వెళ్లవలసిన వారు గంటల తరబడి రోడ్డుపై నిల్చోని ఉన్నారు. ఈరోజు కాకుండా వేరే రోజు చెకింగ్ చేసి ఉంటే బాగుండేదని బీసీ సంఘాలు ఇట్టి విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాయి.

## గ్రామీణ, వ్యవసాయ వాస్తవాలపై గీతంలో కార్యశాల



టైమ్స్ ఆఫ్ వార్త - పటాన్చెరుప్రతినిధి

### 15 పరిశోధనా పత్రాలు- ప్రముఖ ప్రొఫెసర్‌ల చర్చలు

గ్రామీణ, వ్యవసాయ వాస్తవాలపై యువ స్కాలర్ల ఆలోచనలను సమన్వయం చేస్తూ గీతం (GITAM) విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (GSHSS) సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల యువ పరిశోధకుల కార్యశాల నిర్వహించబడింది. అక్టోబర్ 16-17 తేదీల్లో జరిగిన ఈ వర్క్‌షాప్‌కి లిలిభారతీయ సామాజిక శాస్త్ర సంఘం (ISS) సహకారం అందించింది. గ్రామీణ, వ్యవసాయ వాస్తవాలు విమర్శనాత్మక దృక్పథాలు, ఉద్భవిస్తున్న ధోరణులు'అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమానికి ఐఎస్ఎస్ అధ్యక్షురాలు, జేఎన్‌యూ మాజీ ప్రొఫెసర్ లిలిమైత్రేయీ చౌదరిలిలి ఆన్‌లైన్ ద్వారా స్వాగత ప్రసంగం చేశారు. ఆమె, సామాజిక శాస్త్రాల అభివృద్ధిలో యువ పరిశోధకుల పాత్రను ప్రస్తావించారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం మాజీ ఎకనామిక్స్ ప్రొఫెసర్ లిలిడి. నరసింహారెడ్డిలిలి వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తూ, భారతదేశంలో గ్రామీణ, వ్యవసాయ పరివర్తనలపై లోతైన విశ్లేషణ అందించారు. ఐఐటీ బాంబే, ఐఐటీ హైదరాబాద్, జేఎన్‌యూ, ఢిల్లీ విశ్వవిద్యాలయం, అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, బ్రెజిల్ యూఎఫ్ఏబీసీ వంటి ప్రముఖ విద్యాసంస్థల నుంచి వచ్చిన 15 మంది పరిశోధకులు ఆరు విభిన్న నేపథ్య రంగాలలో తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. బెంగళూరు ఫౌండేషన్ ఫర్ అగ్రేరియన్ స్టడీస్‌కు చెందిన డా. అరిందం దాస్, 'ప్రాజెక్ట్ ఆన్ అగ్రేరియన్ రిలేషన్స్ ఇన్ ఇండియా (PARI) పై ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. తదుపరి ప్యానెల్ చర్చల్లో జేఎన్‌యూ ప్రొఫెసర్ సురీందర్ జోధా, ఐఐఎం కోల్‌కతా ప్రొఫెసర్ మనీష్ ఠాకూర్, పాండిచ్చేరి యూనివర్సిటీ ప్రొఫెసర్ బి.బి. మొహంతి, టీఐఎస్ఎస్ ముంబై ప్రొఫెసర్ఆర్. రామకుమార్, హైదరాబాదు యూనివర్సిటీ ప్రొఫెసర్ పురేంద్ర ప్రసాద్, స్వతంత్ర పరిశోధకురాలు డా. ఎస్. సీతాలక్ష్మి పాల్గొన్నారు. సోషియాలజీ విభాగ సమన్వయకర్త డా. అవినాష్, గ్రామీణ-వ్యవసాయ అధ్యయనాల్లో నిరంతర అనుసంధానం అవసరాన్ని నొక్కి చెప్పారు. విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సాకిబ్ ఖాన్ సహసమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యశాల యువ పరిశోధకులకు ఆలోచనల మార్పిడి, సహకార బలపరచడం, మరియు భారతదేశ గ్రామీణ వాస్తవాలపై విమర్శనాత్మక దృక్కోణాన్ని అభివృద్ధి చేసేందుకు ఒక శక్తివంతమైన వేదికగా నిలిచింది.

## ఆయిల్ పామ్ లక్ష్య సాధనలో నిర్లక్ష్యానికి తావిస్తే చర్యలు తప్పవు

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ సాగు జరిగేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 3500 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యం కాగా, ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, ఆయిల్ పామ్ నర్సరీని నిర్వహిస్తున్న ప్రీ-యునిక్ కంపెనీ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై క్లస్టర్ల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్న క్లస్టర్ల అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడంలో విఫలమవుతున్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒప్పందానికి అనుగుణంగా కృషి చేయని పక్షంలో ప్రైవేట్ కంపెనీపై కూడా చర్యలు తీసుకునే అంశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని, ఎంతో లాభదాయకమైన ఈ పంట సాగును చేపట్టి రైతులు ఆర్థిక అభ్యున్నతి సాధించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని పదేపదే సూచిస్తున్నప్పటికీ ఎందుకు పురోగతి సాధించలేకపోతున్నారని నిలదీశారు. ఈ పంట వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు సరైన విధంగా అవగాహన కల్పిస్తూ క్షేత్రస్థాయిలో




ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే, లక్ష్యానికి మించి ఆయిల్ పామ్ సాగు జరుగుతుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రస్తుత సమయం ఎంతో అనుకూలమని సూచించారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, మద్దతు ధర, సుదీర్ఘ కాలం పాటు ఏటేటా సమకూరే రాబడి తదితర అంశాలను అర్థమయ్యే రీతిలో వివరిస్తూ, ఆదర్శ రైతులు ఈ పంటను సాగు చేసేందుకు ముందుకు వచ్చేలా చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఆయిల్ పామ్ సాగు లక్ష్య సాధన కోసం అవసరమైన తోడ్పాటును అందించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జె. గోవిందు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, ప్రీ యూనిక్ కంపెనీ ప్రతినిధులు, ఆయా క్లస్టర్ల ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## నూతన సీఐ తూల శ్రీధర్‌ని సన్మానించిన కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్స్వాడ పట్టణ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తుల శ్రీధర్ ని పూల మాల, శాలువాతో ఘనంగా కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్లు శనివారం నాడు సన్మానించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ గత రెండు నెలల నుండి 50 కేసులను పరిష్కారించాము,సబ్ కలెక్టర్, డి.ఎస్.పి అధికారుల సహకారంతో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ను విజయవంతగా నిర్వహిస్తున్నామని, మీరు సైతం సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్బంగా సీఐ తుల శ్రీధర్ మాట్లా డుతూ శాంతి భద్రతలు కాపాడ తానని కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ కు నా వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మీడియోషన్ వాలంటీర్లు అయ్యాల సంతోష్, రామ కృష్ణ రెడ్డి,అహ్మద్ హుస్సేన్,నాగులగామ సాయిబాబా,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సహకార సంఘం సభ్యులకే చేపల వేట హక్కు...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మత్స్య సహకార సంఘం సభ్యులకే చెరువుల్లో చేపలు పట్టే హక్కు ఉందని ఫిషరీస్ డెవలప్ మెంట్ అధికారి డోలిసింగ్ స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. చెరువుల్లో చేపల వేట హక్కులను దళారులకు లేదా ఇతరులకు అప్పగించడం చట్టవిరుద్ధమని ఆయన పేర్కొన్నారు. అలాంటి ఘటనలు గుర్తించిన వెంటనే సంబంధిత సంఘాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్స్య సహకార సంఘాల ద్వారా మాత్రమే చేపల వేట కొనసాగించాలని, ప్రభుత్వం అందించే ప్రయోజనాలు కూడా సంఘ సభ్యులకే అందుతాయని తెలిపారు. ఈ నిబంధనలను అతిక్రమించి వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్స్యకారులు నేరుగా ప్రభుత్వం నుంచి లబ్ధిపొందాలనుకుంటే నిబంధనలు పాటించాలని సూచించారు.

## ఎర్రగడ్డ డివిజన్ బిఆర్ఎస్ బూత్ కమిటీ సభ్యులతో సమీక్ష..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు డివిజన్లోని ప్రతి బూతులో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు గడపగడపకు చేరేలా వివరించాలని కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు చేసిన మోసాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి రాబోయే ఎన్నికల్లో ఎర్రగడ్డ డివిజన్ లో మెజారిటీ ఓట్లు నమోదు అయ్యేలా కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు బూతు లెవల్లో దొంగ ఓట్లు నమోదు చేసుకున్న వాటిని టిఆర్ఎస్ నేతలు పట్టుకొని ఎలక్షన్ కమిటీ కూడా ఫిర్యాదు చేశారని కాబట్టి ప్రతి ఒక్క కార్యకర్త పట్టుదలతో కృషి చేసి టిఆర్ఎస్ పార్టీ గెలిచే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడాలి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా,కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, సంజీవ్, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు..

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండలం సింగం పల్లి దుర్గా నగర్ గ్రామం కింది తాండలలో పశువులకు ఉచిత గాలి కుంటూ నివారణ టీకాల కార్య క్రమం నిర్వా హంచారు. పశువర్ధక మరియు పశు వైద్య ఆధ్వర్య ములో, మాక్లూర్ మండల పశు వైద్యాధి కారులు, డాక్టర్ ఉమామ సాహెర్, వారి శిబ్బందితో కలిసి పశువులు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ,పశువులకలిగిన రైతులు, సంవత్సరానికి 2 సార్లు ఈ నివారణ టీకాలు పశులకు వేయించాలని అన్నారు. ఈ వ్యాధిసోకడం వలన పశువులు నిరసించి ఉత్పా దకశక్తి తగ్గి,పునరుత్పత్తి సామార్థ్యం తగ్గుతుందని రైతులకు తెలియ జేశారు. కార్యక్రమంలో వీరితోపాటు టి. వినిత వియల్ఓ, ఆర్.కల్యాణి జెవిఓ,అహ్మద్ పాషా విఎ, అలాగే శ్యామల, గంగాధర్, పుష్ప, సికిందర్ గోపాలా మిత్రులు సుదీర్,తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు ఖాయం..



**నవీన్ యాదవ్ 50వేల మెజారీతో గెలుపు తథ్యం.బండి రమేష్**

**కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు..**

**ఇంచార్జి బండి రమేష్..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 50 వేల మెజార్టీతో గెలవడం ఖాయమని పీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. పార్టీ విజయానికి రేపటినుండి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించనున్నట్టు ఆయన ప్రకటించారు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద శాతం అమలు చేసి తీరుతామని ఆయన అన్నారు. నియోజవర్గానికి చెందిన పార్టీ నాయకుడు శివ చౌదరి పుట్టినరోజు సందర్భంగా శు క్రవారం రాత్రి కేపీహెచ్ బి కాలనీ ఫోర్త్ ఫేస్ లో పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై శివ చౌదరికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసి, అభినంది ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవస్థలను ధ్వంసం చేసి అభివృద్ధి అన్నది చేశారని ధ్వజమెత్తారు. ఈ సమా వేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 200 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు రమేష్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. బీసీ రిజర్వేషన్ కు తాము కట్టుబడి ఉన్నామ న్నారు. బీసీ బంధుకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు..

## ఇస్రో కేంద్రాన్ని సందర్శించడానికి ఎంపికైన కోనాపూర్ విద్యార్థిని



టైమ్స్ ఆఫ్ వార్త ఌ బాన్సువాడ:

బాన్సువాడ మండలం కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న జి. శైలజ భారత అంతరిక్ష కేంద్రం (ఇస్రో) కేంద్రాన్ని సందర్శించడానికి ఎంపికయింది. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయుడు శేఖర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ చెరువుతో భారతదేశం అంతరిక్ష విజ్ఞానానికి చేసిన సేవలు అనె అంశంపై జరిగిన జిల్లా స్థాయి పోటీ పరీక్షలలో పాల్గొని 245 విద్యా ర్థులలో 12వ స్థానంలో ఎంపికయింది. ఈరాత పరీక్షలు ఎంపికైన విద్యార్థిని జీ. శైలజ భారత అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించడానికి త్వరలోనే బయలు దేరుతుందని ప్రధానోపాధ్యాయుడు శేఖర్ తెలిపారు. ఈ ఘనత సాధించిన జి శైలజను ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు తోటి విద్యార్థి, విద్యార్థినులు అభినందించారు. శైలజ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరో హించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు శేఖర్, విద్యార్థిని తండ్రి శంకర్ ఉపాధ్యాయులు నబి, అంజయ్య, రమేష్, ప్రేమ్ నర్సింగ్ రావు, స్నేహలత, నర్సింలు, సుజాత, శివప్రసాద్, సౌజన్య, అనిత, ప్రసాద్, శ్రీనివాస్, నాగరాణి, స్వర్ణలత, కిరణ్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు..

టైమ్స్ ఆఫ్ వార్త ఌ బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రలో హైదరాబాద్ మున్నూరు కాపు ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభచూపిన కాపు విద్యార్థులకు శనివారం పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా పదో తరగతి, ఇంటర్‌లో 90 శాతం మార్కులకుపైగా సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, గోల్డ్ మెడల్స్‌తో పాటు రూ. 2,000 నగదు పురస్కారాలను అందజేశారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఉపాధ్యాయులు మేకల విఠల్ మాట్లాడుతూ.. మున్నూరు కాపు ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయ మన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని అన్నారు. ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ.. 20ఏళ్లుగా వెనుకబడిన మున్నూరు కాపు కుటుంబాలకు విద్యా రంగంలో సహాయ కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్యార్థులకు చదువు కొనసాగించేందుకు చేయూతనిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ఛైర్మన్ యామ రాములు, సొసైటీ ఛైర్మన్ ఇంగురాములు, ఉ పాధ్యాయులు కంఠం శ్రీనివాస్, నారం వెంకటి, సత్యం, మద్దూర్ నర్సింలు, మేకల గాలయ్య, మేకల సురేష్, లాడేగమ గంగాధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## "యువత సన్మార్గంలో నడిచినప్పుడే దేశ భవిష్యత్తు"

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య**

**జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్ వారి సరికొత్త ఆలోచన**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

సమాజంలో యువత సన్మార్గంలో నడిచినప్పుడే దేశ భవిష్యత్తు బాగుంటుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా యువత డ్రగ్స్, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు యువత కోసం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించిన సందర్భంగా ఏర్పాటుచేసిన ముగింపు కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలోని జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జఫ్స ప్రాంగణంలో 16 గ్రామాల నుంచి 16 టీంలను ఏర్పాటు చేసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా యువత డ్రగ్స్, చెడు వ్యసనాలకు దూరముగా ఉండేందుకు యువత కోసం క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని జక్రాన్ పల్లి పోలీస్ వారి ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుంచి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... యువకులకు మీరందరూ ఈ వాలీబాల్ టోర్నమెంట్‌లో ఉత్సాహంగా పాల్గొని ఆటలో స్ఫూర్తిని చూపినందుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇది కేవలం ఒక ఆట మాత్రమే కాదు, మిమ్మల్ని నైతికంగా, శారీరకంగా, మానసికంగా బలంగా తీర్చిదిద్దే ఒక మంచి సాధనంగా కూడా భావించాలన్నారు. ఈ రోజు మన సమాజంలో యువత పెద్ద ఎత్తున మత్తుపదార్థాల వైపు ఆకర్షితమవుతోందని, ఇది ఒక ప్రమాదకరమైన మార్గమని, ఒక్కసారైనా ఆ వ్యసనాల్లోకి అడుగుపెడితే జీవితాన్ని పూర్తిగా నాశనం చేసుకునే ప్రమాదం ఉందన్నారు. యువత దేశ భవిష్యత్తు, మీరు ఆరోగ్యంగా ఉంటూ మంచి ఆశయాలతో, పట్టుదలతో ముందుకు సాగాలని, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మీకు సానుకూలమైన దారిలో దిశానిర్దేశం చేస్తాయన్నారు. మిమ్మల్ని వ్యసనాల నుంచి దూరంగా ఉంచి సహజీవనాన్ని, క్రమశిక్షణను, మానవతను నేర్పుతాయని, మన బాధ్యతలు మనమే గుర్తించాలన్నారు. మంచి స్నేహితులను, మంచి అలవాట్లను ఎంచుకోవాలని ఆయన యువతకు సూచించారు. మీరు చేసిన ప్రతి మంచి పని మీ కుటుంబాన్ని, సమాజాన్ని గర్వపడేలా చేస్తుందని హితవు పలికారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డి, డిచిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. వినోద్, జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎండీ. మాలిక్ రెహమాన్, 16 వాలీబాల్ జట్ల యువత, పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్ల మద్దతుగా చిన్న గూడూరు లో ప్రశాంతంగా బంద్

**రాష్ట్రవ్యాప్తంగా బీసీ బంద్‌కు విస్తృత స్పందన**

**రోడ్డెక్కిన బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు**

**"సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఉద్యమం" కమలాకర్**

**స్వచ్ఛందంగా మూతపడ్డ దుకాణాలు, వ్యాపార సంస్థలు**

**ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా బంద్ ప్రశాంతంగా ముగింపు**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల మద్దతుగా పిలుపునిచ్చిన బీసీ బంద్ చిన్నగూడూరు మండలంలో విశేష స్పందన పొందింది. ఉదయం నుంచే బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు బంద్ విజయవంతం చేయడానికి రోడ్డెక్కారు. స్థానిక కేంద్రాలు, గ్రామాలలో బీసీ సంఘాల ప్రతినిధులు ర్యాలీలు నిర్వహించి నినాదాలతో మార్మోగించారు. మండల పరిధిలోని దుకాణాలు, వ్యాపార సంస్థలు, హెూటళ్లు, ఆటోలు, చిన్న వ్యాపారాలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ప్రజలందరూ బీసీ రిజర్వేషన్ల పెంపును సమర్థిస్తూ ఐకమత్యం చూపించారు. బీసీ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కలసికట్టుగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ, "బీసీ రిజర్వేషన్ల పెంపు కేవలం ఒక వాగ్దానం కాదు ఌ ఇది సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఉద్యమం. బీసీలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారికి సరైన రాజకీయ, సామాజిక వాటా రావాల్సిన సమయం ఆసన్నమైంది" అని అన్నారు. కమలాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వెనుకబడిన వర్గాల పక్షాన నిలుస్తుందని, 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం పార్టీ తహతహలతో పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. బీసీ సంఘాల ఐక్యతతో ఈ బంద్ ప్రజా ఉద్యమంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిక్కు, మండల ప్రధాన కార్యదర్శిలు పట్ల రవికిరణ్, నాగేష్, డోర్నకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శాగంటి సందీప్, మండల యూత్ అధ్యక్షులు రాజు ముదిరాజ్, విద్యార్థి నాయకులు చిత్తారి సోమన్న, సీనియర్ పాత్రికేయులు జంపాల చక్రధర్, మాజీ ఎంపిటిసి కొమరెల్లి, గ్రామ అధ్యక్షులు బత్యం రమేష్, గౌడ సంఘ నాయకులు సత్యనారాయణ, బర్తపుర రమేష్, గంధసిర వెంకన్న, బాబు, రామన్న, భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వెంకన్న, భారతపురం యాకన్న, దాసరి శ్రీను, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గండి ఉ ప్పలయ్య, మరసాని శ్రీను,జంపాలా శ్రీనివాస్, బెడద మధు, గంగాధర ఉప్పలయ్య పాల్గొన్నారు

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
19-10-2025


# అన్ని వ్యాధుల మాదిరిగానే హిమోఫిలియా

## హిమోఫిలియా చాప్టర్ డిస్ట్రిబ్యూషన్, ఫ్యాక్టర్ ఎస్సే టెస్ట్, సెల్ఫ్ ఇన్ఫ్యూజన్ ఆఫ్ కాన్సన్ట్రేట్స్ శిబిరంలో ప్రముఖులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అన్ని వ్యాధుల మాదిరిగానే హిమోఫిలియా అని ప్రముఖ దంత వైద్య నిపుణులు సీనియర్ వైద్యులు డాక్టర్ నందకుమార్, వైద్యులు, వక్తలు అన్నారు. హిమోఫిలియా బారిన పడ్డామని ఎలాంటి ఆందోళన చెందకుండా మనో ధైర్యంగా ముందుకు సాగినప్పుడే ఎంతటి వ్యాధినైనా అధిగమించి జీవితంలో రాణించవచ్చని సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో హిమోఫిలియా చాప్టర్ డిస్ట్రిబ్యూషన్, ఫ్యాక్టర్ ఎస్సే టెస్ట్, సెల్ఫ్ ఇన్ఫ్యూజన్ ఆఫ్ కాన్సన్ట్రేట్స్ శిబిరానికి హిమోఫిలియా సొసైటీ నిజామాబాద్ చాప్టర్, ఇంటాస్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ కే. నందకుమార్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ మనోజ్ సాయి, డాక్టర్ ఇందు గైనకాలజిస్ట్, స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, హిమోఫిలియా నిజామాబాద్ చాప్టర్ అధ్యక్షులు విజయానందరావు, సూర్య హెల్త్ ఆర్గనైజేషన్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాజేంద్ర కుమార్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిమోఫిలియా అనేది డయాబెటిస్ మరియు ఇతర దీర్ఘకాలిక వ్యాధుల మాదిరిగానే హిమోఫిలియా ఒక వ్యాధి అన్నారు. ఈ వ్యాధి పట్ల ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. హిమోఫిలియా అనేది ఒక రాజవంశపు వ్యాధిగా గుర్తించడం జరిగిందన్నారు. అయితే ఈ వ్యాధి పుట్టుకతో రావడం, వంశపార్యంపరంగా రావచ్చు లేదా వంశంలో లేనప్పటికీ రూపాంతరం చెందడం వల్ల కూడా రావచ్చన్నారు. ఈ వ్యాధి బారిన పడ్డామని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని సూచించారు. చాలావరకు చాలామంది దీర్ఘకాలిక వ్యాధులైన డయాబెటిస్ బిపి, క్యాన్సర్ అలాంటి వ్యాధుల బారిన పడ్డప్పటికీ వాటిని అధిగమించడం అతి కష్టం కానీ హిమోఫిలియాను తట్టుకొని ఆధిగమించడం కేవలం జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా సాధ్యమవుతుందని సూచించారు. హిమోఫిలియా సొసైటీ అధ్యక్షుడు విజయానంద రావు ప్రస్తుతం 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ కొన్ని ఏళ్ళ క్రితం హిమోఫిలియా భారిన పడ్డప్పటికీ మనోధైర్యంతో ముందుకు సాగి హిమోఫిలియా వ్యాధిగ్రస్తులు భయాందోళన చెందకుండా వారిలో మనోస్థైర్యం నింపే దిశగా కృషి చేయడం సంతోషకరమన్నారు. అలాగే దివ్యాంగుల ఉన్నతి కోసం స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి కార్యదర్శి సిద్దయ్య స్నేహ సొసైటీని స్వచ్ఛందంగా నెలకొల్పి కొన్నేళ్లుగా ఎంతోమంది



దివ్యాంగుల ఉన్నతి కోసం కృషి చేస్తున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందేనని, వారి బాగోగులతోపాటు ప్రభుత్వం నుంచి వారికి రావలసిన హక్కుల కోసం ఎంతో కృషి చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. మరీ ముఖ్యంగా హిమోఫిలియా వ్యాధి వల్ల పిల్లలు పెద్దలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా పాలన యంత్రాంగం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సంక్షేమం, అభ్యున్నతి కోసం కృషి చేయడం వారి సేవా తాత్పర్యానికి నిదర్శనం అన్నారు. హిమోఫిలియా వ్యాధి బారిన పడ్డప్పటికీ పిల్లలు పెద్దలు ఎక్కువగా ఆటలు ఆడడం దెబ్బలు తగిలించుకోవడం వల్ల మాత్రమే ఎక్కువ ఇబ్బంది ఎదురుకోవాల్సి వస్తుందని తెలిపారు. దెబ్బలు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కీళ్లు కండరాళ్లు దెబ్బతినకుండా ఉండడంతో పాటు అంగవైకల్యం బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 1500 మంది హిమోఫిలియా వ్యక్తులు ఉండవచ్చని అధికారుల అంచనా అయినప్పటికీ ఈ వ్యాధిగ్రస్తులు ఉన్నవారు హిమోఫిలియా సొసైటీలో వారి పేర్లు నమోదు చేసుకోకపోవడం బాధాకరమన్నారు. ఎందుకంటే స్నేహ సొసైటీ, ఇంటాస్ ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అందరికీ చేరే విధంగా కృషి చేస్తున్న నమోదు చేసుకొని వారికి అందకపోవడం బాధ కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. హిమోపిలియా వ్యాధిగ్రస్తులకు సైతం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయంతో పాటు పెన్షన్ ఇతరత్రా వసతులు, పరికరాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం హిమోఫిలియా చాప్టర్ 8 కు సంబంధించిన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో హిమోఫిలియా సొసైటీ నిజామాబాద్ చాప్టర్ అధ్యక్షుడు దాసరి విజయ ఆనందరావు, ఇంటస్ ఫౌండేషన్ రిప్రెసెంటేటివ్ కరుణాకర్, ఎజాజ్, గంగారం తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ సెలక్షన్ అంజలి నింబాల్కర్‌ను కలసిన డీసీసీ అభ్యర్థులు..

## కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిజాయితీ, కృషి, ప్రజాసేవే ముఖ్యం.. అంజలి నింబాల్కర్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

మెడ్చల్ జిల్లా డీసీసీ అభ్యర్థుల సమావేశం డాక్టర్ అంజలి నింబాల్కర్ (ఏఐసీసీ డీసీసీ సెలక్షన్ ఇంచార్జి) అధ్యక్షతన గ్రాండ్ మినర్వా, కోంపల్లిలో ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో మెడ్చల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, డీసీసీ అధ్యక్ష పదవికి ఆసక్తి చూపిన అభ్యర్థులు పాల్గొన్నారు. ప్రతి అభ్యర్థి తన అభిప్రాయాలను, జిల్లా కాంగ్రెస్ బలపరచడానికి తాను చేపట్టబోయే చర్యలను వివరించారు. డాక్టర్ అంజలి నింబాల్కర్ మాట్లాడుతూ ం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిజాయితీ, కృషి, ప్రజాసేవ ప్రధానమైన ప్రమాణాలు అవుతాయని తెలిపారు. యువ నాయకులు, మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని ఆమె పేర్కొన్నారు.

# కార్యకర్తలే జిల్లా అధ్యక్షున్ని ఎన్నుకోవడం సంతోషకరం

## రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్

పార్టీలోని కార్యకర్తలే జిల్లా అధ్యక్షున్ని ఎన్నుకోవడం సంతోషకరంఅని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికలో కార్యకర్తల అభిప్రాయ సేకరణలో భాగంగా డిచ్‌పల్లి, ధర్పల్లిల లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లలో నిర్వహించిన "సంఘటన్ శ్రీజన్ అభియాన్" సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య విధానంలో కార్యకర్తల చేతనే జిల్లా అధ్యక్షుడిని ఎన్నుకోవడం ఎంతో సంతోషకరం అన్నారు. ఇతర పార్టీల్లోలాగా పై అధికారుల నిర్ణయం కాదు, కార్యకర్తలే తామే నాయకుడిని ఎన్నుకోవడం కాంగ్రెస్ ప్రత్యేకత అని అన్నారు. అదే విధంగా నిజామాబాద్ జిల్లాకు అగ్రికల్చర్ కళాశాల కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. అగ్రికల్చర్ కళాశాల నిజామాబాద్ రూరల్ ఏర్పడేందుకు తాను వర్షాకాల శాసనసభ సమావేశాల్లో చేసిన కృషి ఫలించిందని చెప్పారు. 42% బీసీ రిజర్వేషన్‌పై కాంగ్రెస్ కట్టుబడి ఉంది కానీ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు దానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయన్నారు. బీసీ సంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని భూపతి రెడ్డి తెలిపారు. అలాగే త్వరలో నిజామాబాద్ జిల్లాకు వెటర్నరీ కాలేజ్ కూడా కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరనని చెప్పారు. ఈ సమావేశంలో పార్లమెంటరీ అబ్జర్వర్ బల్మూరి వెంకట్ నర్సింగ్ రావు, మాజీ మేయర్ పరిజతం రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, శేఖర్ గౌడ్, మునిపల్లి సాయి రెడ్డి, నగేష్ రెడ్డి, మారా చంద్రమోహన్ రెడ్డి, వేణు యాదవ్ తో పాటు పలు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ లను వెంటనే అమలు చేయాలి..

## బీసీ వర్గాల సంక్షేమం కోసం, జర్నలిస్టులు సాధించిన విజయాలు గుర్తించాలి.. : బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలనీ, బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ (జేఏసీ)సభ్యులు తొట్ల పరమేష్, కొహీర్ నాగరాజు,దాదే వెంకట్, తేళ్ల హరికృష్ణలు అన్నారు. తెలంగాణ లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం విడుదల చేసిన జీవోకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ, శనివారం చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో భాగంగా, కేపీహెచ్ బీ రోడ్ నెంబర్ వన్,గాంధీ విగ్రహం వద్ద నిరసన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ,బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో,జీవో నెంబరు 9 ను విడుదల చేసి ఎన్నికలకు సిద్ధం కాగా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చట్టబద్ధత కల్పించకుండా తాత్సారం చేస్తుందని విమర్శించారు. "తెలంగాణలో బీసీ వర్గాల సంక్షేమం కోసం జర్నలిస్టులు ఫ్రంట్ లైన్‌లో పనిచేసి సాధించిన విజయాలు గుర్తించాలన్నారు. ఇప్పుడు బీసీ రిజర్వేషన్ సాధనానికి కూడా ఇదే కృషి కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జర్నలిస్ట్ లు నవీన్, నామాల శ్రీధర్, శ్రీకాంత్, భాస్కర్ చారి, శ్రీకాంత్, గాదె లక్ష్మణ్ గౌడ్, కిషోర్ నరసింహ, శంకర్, గోపీ కురుమ చంద్రశేఖర్, రాము, హరి, వెంకటేష్ నాగరాజు , హేమంత్, తదితరులు పాల్గొన్నారు..

# పనిబాటలో పారిశుద్ధ్య కార్మికులు

## లక్ష్మీదేవిపేటలో శ్రమైక జీవనం

## పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్న కార్యదర్శి

టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. నూతనంగా వీధుల్లో చేరిన పంచాయతీ కార్యదర్శి నాగరాజు గ్రామంలో పారిశుద్ధ్య పనుల పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. పారిశుద్ధ్య పనులతో పాటు త్రాగునీటిని సరఫరా చేసే పైపు లైను మరమ్మతులను సైతం ఎప్పటికప్పుడు చేపడుతున్నారు. సుమారు 9 మంది కార్మికులు ఉదయాన లేచింది మొదలు సాయంత్రం వరకు వీధుల్లో ఉంటూ పారిశుద్ధ్య పనుల్లో కొనసాగుతున్నారు.

# మాక్లూర్ మండలంలో బీసీ బంద్ సక్సెస్

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



రాష్ట్రమంతట బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం మాక్లూర్ కేంద్రం తోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించిన బీసీ బంద్ కార్య క్రమం, శాంతి యుతంగా, విజయ వంతంగా సక్సెస్ అయ్యింది. బీసీ రిజర్వేషన్ల పెంపు, ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు, విద్యా రంగంలో రాయితీలు వంటి కీలక డిమాండ్లతో బీసీ సంఘాలు ఈ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ బంద్‌కు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో పాటు వివిధ ప్రజా సంఘాలు బంద్‌లో పాల్గొన్నాయి. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో వ్యాపార సంస్థలు, స్వచ్ఛందంగా మూసి ఉంచారు. చిన్న టీ స్టాల్ నుండి కిరాణా దుకాణల వరకు స్వచ్ఛందంగా పాటించారు. బంద్ సందర్భంగా మాక్లూర్ కేంద్రంలో పాఠశాలలకి కాంగ్రెస్ నాయకులు వెళ్లి బంద్ పాటించమని పాఠశాలను ఒకరోజు మూయించారు. కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గుండెపోటు బాధితులకు సీపీఆర్‌తో ప్రాణదానం

## కల్లడి పి ఎచ్ సి డాక్టర్ ప్రకాష్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

ఆకస్మిక గుండెపోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ (కార్డియో పల్మోనరీ రిససిటేషన్) చేయడం ద్వారా వారి ప్రాణాలను రక్షించవచ్చని కల్లడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రకాష్ కుమార్ తెలిపారు. దీనిపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఆయన చెప్పారు. ఆలూర్ మండల కల్లడి కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన సీపీఆర్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజాజీవితంలో ఎవరికైనా అకస్మాత్తుగా గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని, అలాంటి సందర్భాల్లో తక్షణమే సీపీఆర్‌తో ప్రథమ చికిత్స అందిస్తే, ఆ వ్యక్తి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడే అవకాశం ఉంటుందని వివరించారు. ఒక వ్యక్తికి ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ వచ్చినప్పుడు, వైద్య సహాయం అందేలోపు ఛాతీపై 30 సార్లు నొక్కి,2 సార్లు శ్వాస ఇవ్వడం (30:2 నిష్పత్తి) ద్వారా గుండెను సాధారణ స్థితికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ విధానం యొక్క ప్రాధాన్యతను గ్రామాల నుంచి పట్టణాల దాకా అందరిలోనూ పెంచేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం, విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బందికి, గ్రామస్తులకు చేతులతో సీపీఆర్ విధానాన్ని స్వయంగా చేసి చూపించి,దాని ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో ఈయనతోపాటు డా. రామకృష్ణ, ఆరోగ్యావిస్తీర్ణ అధికారి ప్రవీణ్ రెడ్డి, మరియు సుమతి, పద్మ, వనిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగం,ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, వైద్యసిబ్బంది, సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కేంద్రంలో బంద్ విజయవంతం

## బంద్ చేసిన విద్యాసంస్థలు, వర్తక వ్యాపార సంఘాలు

## కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతుతో బంధు విజయవంతం

## బీసీ ఎంపీలు రాజీనామా చేయాలి

## బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాటా దక్కలి

## బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు



ములుగు జిల్లా కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల కొరకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్‌ను ప్రకటించగా అట్టి బంద్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ విచ్చేసి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ వాటా కల్పిస్తూ తీసుకున్న నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాటా దక్కాలి అనేది కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని, వెంటనే కేంద్ర ప్రభుత్వం గవర్నర్ దగ్గర పెండింగ్లో ఉన్న బిల్లును వెంటనే ఆమోదించి బీసీలకు సత్వర న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భముగా వంగ రవి యాదవ్ మాట్లాడుతూ బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాటా దక్కాలని, రాజకీయంగా బీసీలు కూడా ఎదగాలని, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తూ ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కమిషన్ ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ వేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీకి బీసీలు రాజకీయంగా ఎదగడం ఓర్చుకోలేక గవర్నర్ దగ్గర బీసీ రిజర్వేషన్ బిల్లును పెండింగ్లో పెడుతున్నారని వాపోయారు. వెంటనే గవర్నర్ దగ్గర పెండింగ్లో ఉన్న బిల్లును చేయించాల్సింది కేంద్ర ప్రభుత్వం ఎందుకు అలసట ప్రదర్శిస్తుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ ప్రధానిని ఇచ్చిన అని జబ్బలు చరచుకునే బీజేపీ పార్టీ ఇవ్వాళ బీసీలకు మాత్రం సమాన వాటా అందకుండా కుట్రలు పన్నుతుందని, అందుకే బీసీ జేఏసీ సంఘాల తరుపున కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నాం అని, వెంటనే తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ఎంపీలు తమ నిరసన ఎంపీ పదవి రాజీనామా ద్వారా తెలియజేయాలని, కేంద్రం దిగివచ్చే వరకు పోరాటాలు చేస్తాం అని, బీసీలకు ఖచ్చితంగా సమాన వాటా దక్కేదాక మా పోరాటం ఆగదు అని అన్నారు. ఈ కార్ర్యమంలో ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి, కిసాన్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, ములుగు మండల బీసీ సెల్ అధ్యక్షులు పోడాల ఓంప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి మునినపెల్లి కుమార్ గౌడ్, ములుగు జెడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ మీర్జా, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్, జిల్లా అధికార ప్రతినిధి ఎండి. అహ్మద్ పాషా, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు, బీసీ కుల సంఘాలు, బీసీ సకల జనులు అందరూ పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
19-10-2025
7

# "కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం"



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. రిజర్వేషన్ల అమలుకు అన్ని సంఘాలు, రాజకీయ పార్టీలతో సహా తెలంగాణ బంధుకు పిలుపును సిపిఎం పార్టీ స్వాగతిస్తూ మద్దతు కూడా తెలియజేస్తుంది. కానీ ఏ బిజెపి అయితే కేంద్రంలో అధికారంలో ఉండి బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందో ఆ బిజెపి కూడా పాల్గొనటం ఆశ్చర్యకరం అని నాయకులు అన్నారు. అంటే దొంగే దొంగ అని అరుస్తున్నట్టు ఉందని, నిన్న సిపిఎం పార్టీ వృత్తి సంఘాలు బీసీ రిజర్వేషన్ల ఫైల్ మీద గవర్నర్ సంతకం చేయాలని చలో రాజభవన్ కార్యక్రమం నిర్వహించగా నిర్దాక్షణంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో కుక్కినారన్నారు. అలాగే ఇవన్నీ మర్చిపోయిన బిజెపి ఈ రోజు బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరుపుతున్న తెలంగాణ బంధుకు జిల్లా స్థాయిలో కానీ రాష్ట్రస్థాయిలో కానీ బిజెపి వారే ఉన్నారన్నారు. మరి ఆర్ కృష్ణయ్య ఎంపీ కదా.., బిజెపి నుంచి మరొక 8 మంది లోక్సభ సభ్యులు కారా...?బిజెపి నుంచి ఎమ్మెల్యేలు 8 మంది లేరా..? మీరంతా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాజభవన్ కు పోయి అసెంబ్లీ తీర్మానం చేసిన బీసీ రిజర్వేషన్లు బిల్లు పైన సంతకం పెట్టించండన్నారు. నరేంద్ర మోడీతో ఒత్తిడి తీసుకొచ్చి సంతకం చేయించండి...బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత తేండి... ఇది వదిలిపెట్టి రోడ్డెక్కి ఎక్కడ బీసీలకు దూరమైతామేమో అన్న భయంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు సిగ్గు లేదా అని ప్రజలు అడుగుతున్నారన్నారు. అంతేకాదు గతంలో బండి సంజయ్ ఏమన్నారు అంటే.. కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకుంటాం అని పత్రిక ముఖంగా నిర్భయంగా, నిస్సిగ్గుగా చెప్పినాడన్నారు. మీరు ఆయన వారసులు కారా అని అడుగుతా ఉన్నామన్నారు. బిజెపి నాయకత్వాన్ని అందుకే కచ్చితంగా నిలదీస్తాం, 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేంతవరకు నిర్విరామంగా, నిస్వార్ధంగా, పారదర్శకంగా సిపిఎం పార్టీ పోరాటంలో అందుకు ప్రజలు సహకరిస్తున్నారన్నారు. బిజెపి ద్వంద వైఖరిని బీసీలు, ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. ఇప్పటికైనా బిజెపి వారుఈ తెలంగాణ బంధు కార్యక్రమంలో కాదు తెలంగాణ అసెంబ్లీ తీర్మానించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల ఫైలు పై గవర్నర్ తో సంతకం పెట్టించాలని, కేంద్ర ప్రభుత్వంతో బీసీ రిజర్వేషన్కు చట్టబద్ధత తేవాలని, అంతేకాదు పిలవని పేరంటానికి పోయినట్టుగా దేశంలో 15% జనాభా ఉన్న అగ్రకులాల వారికి ఈ డబ్ల్యూ ఎస్ కింద 10% రిజర్వేషన్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి 60 శాతంగా ఉన్న బీసీలకు ఇవ్వాలని తెలవదా అని ప్రశ్నించారు. దీన్ని రాజకీయం చేస్తా ఉంది బిజెపి ప్రభుత్వం అని, అయ్యా ప్రధానమంత్రి.. ఇప్పటిదాకా మీరు బీసీ అని అనుకుంటున్నాం, బీసీవా అగ్రకులమా..? బిసి ఓట్లు దండుకొని అధికారంలోకి రావాలని బీసీ జపం చేసావా..? నిజంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తెలంగాణలో అమలు చేయడం కోసం అసెంబ్లీ తీర్మానం చేసిన ఫైల్ మీద గవర్నర్తో సంతకం పెట్టించి., దేశవ్యాప్తంగా చట్టాన్ని చేయించాలని చెప్పి డిమాండ్ చేశారు. ఇదే జరగకపోతే మీరు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు, జిల్లా కమిటీ సభ్యులు సుజాత, ఐద్వా సంఘం జిల్లా అధ్యక్షురాలు అడవల అనిత, వృత్తి సంఘాల నాయకులు ఎస్ శేఖర్ గౌడ్, వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇడగొట్టి వడ్డెన్న, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నల్వాల నరసయ్య, విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్, కార్యకర్తలు భీమశంకర్ రాజు గోవిందు లక్ష్మి రజియ పాల్గొన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధికారత కోసం తెలంగాణ బంద్ విజయవంతం..

**ఈ బంద్ చారిత్రాత్మక విజయాన్ని సాధించింది..వడ్డేపల్లి రాజేశ్వర్ రావు**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధికారత కోసం జూబ్లీ బస్ స్టేషన్ వద్ద నిర్వహించిన తెలంగాణ బంద్ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ బంద్ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా లీగల్ సెల్ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘాల నాయకులు, ఆర్టీసీ కార్మికులు, విద్యార్థులు, మహిళలు, బీసీ వర్గాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొని బంద్ను ఘనవిజయవంతం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఁ"బీసీ వర్గాల హక్కులు, 42 శాతం రిజర్వేషన్ల సాధికారత కోసం బిజెపి పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందనీ, బిజెపి పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని. బీసీలకు న్యాయం జరిగే వరకు ఈ ఉద్యమం ఆగదనీ. సబ్బండ వర్గాల ప్రజల మద్దతుతో ఈ బంద్ చారిత్రాత్మక విజయాన్ని సాధించింది,"అని తెలిపారు. అలాగే, బీసీల ఐక్యత వర్ధిల్లాలని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కులగనలలో తప్పుడు లెక్కలు చూపించి, మోసపూరిత వాగ్దానాలు చేసి బీసీలను మోసం చేసింది ఇది గమనించి వారికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

## జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పలు విద్యా సంస్థలను బందు జరిగింది. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు వేణుగోపాల స్వామి చారి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అధిక మెజారిటీ జనాభాగా ఉన్న బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జరుగుతున్న పోరాటానికి యు ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం మద్దతు తెలియజేస్తూ 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని తెలియజేశారు. అలాగే నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా యూసఫ్ విద్యార్థి సంఘంగా మద్దతు తెలియజేయడం జరిగిందని అందులో భాగంగానే జిల్లా కేంద్రాల్లోని పలు ప్రభుత్వ విద్యా సంస్థలను బంద్ లో భాగస్వామ్యం చేస్తూ బందు చేయించడం జరిగిందని తెలియజేశారు. ఈ బందుకు సహకరించిన వ్యాపారులకు విద్యార్థులకు అన్ని రంగాల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనకై సకలజనుల సమ్మెతర పోరాటాలు నిర్వహించాలని, ఈ పోరాటంలో యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ముందుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి సోను పటేల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి..

**ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుంది వెనక్కి తగ్గేదే లేదు..**

**టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ విషయంలో వెనక్కి తగ్గేదే లేదని టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం బీసీ సంఘాలు నిర్వహించిన బందుకు కాంగ్రెస్ పార్టీ అధికారంగా మద్దతు తెలిపిన తెలిసింది. ఈ మేరకు కూకట్ పల్లి నియోజకవర్గంలో రమేష్ ఆధ్వర్యంలో మూసాపేట్ లోని మున్సిపల్ కార్యాలయం నుంచి కూకట్ పల్లి వై జంక్షన్ వరకు పార్టీ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి బీసీ సంఘాలు వర్ధిల్లాలి బీసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ బంద్ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీల సైతం పాల్గొని పూర్తి మద్దతు పలికాయి. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు. కేంద్రం తలుచుకుంటే ఈ విషయంలో ఐదు నిమిషాల్లో బిల్లు పాస్ చేయవచ్చని కానీ ఉద్దేశపూర్వకంగానే బిల్లును పక్కన పెట్టిందన్నారు. రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలకు వెళుతుందన్నారు. ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి సందేహం ఉండాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు..

## సీసీఐకె నేరుగా పత్తి విక్రయించండి

**-కొనుగోలు సెంటర్ లను సద్వినియోగం చేసుకోండి.**

**-రైతులు మద్దతు ధర పొందండి.**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి.

పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని.. మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. టేక్మాల్ మండలంలోని బర్దిపూర్ లో పత్తి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో మొత్తం 25939 మంది రైతులు 34903 ఎకరాల్లో పత్తి సాగు అయ్యిందని. అంచనా వేశారన్నారు. జిల్లా లో సిద్ధార్థ జిన్నింగ్ మిల్ పాపన్నపేట్ లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పత్తి ధరలు పింజరకం బీబీ మోడ్ 8110, గా పింజరకము బిబి స్పెషల్ 8060 గా, పింజరకము ఎం ఇ సి హెచ్ 8010 గా ఉన్నాయన్నారు. ఇందుకు సంబందించి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు పత్తి కొనుగోలు కేంద్రాలను మనటరింగ్ చేసేందుకు వారీగా లోకల్ కమిటీ లను నియమించి ఎప్పటికప్పుడు రైతులు మద్దతు ధర పొందెల కృషి చేయాలన్నారు లీగల్ మెట్రాలాజి అధికారులు తేమ కొలిచే యంత్రాలను పరిశీలించాలన్నారు సీసీఐ అధికారుల పర్యవేక్షణ ఉండాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా జీన్నింగ్ మిల్లు యాజమాన్యం తగు జాగ్రత్త లు తీసుకో వాలన్నారు ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్ని మాపాక శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారూ.

## మంగపేటలో బైక్ ర్యాలీ



టైమ్స్ ఆఫ్ వార్త- ములుగు

బీసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ లో బిఆర్ఎస్ పార్టీ మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. మంగపేట మండలం రాజుపేట నుండి కమలాపురం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలలో మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పార్టీ సీనియర్ నాయకులు, చిలకమర్రి రాజేందర్, మాలికంఠ శంకర్ , గాదె శ్రీనివాస చారి, గ్రామ కమిటీ అధ్యక్షులు, యాగ్గడి అర్జున్, మునిగేల సాంబులు, పార్టీ నాయకులు లోడి కృష్ణ, పూసల నర్సింహా రావు , నక్క యాకయ్య, యూత్ నాయకులు ముప్పారాపు సందీప్, కేక్కం జగదీష్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. ములుగు జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో గ్రామాలలో రాజకీయ పార్టీలకు అతీతంగా జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛందంగా బందు నిర్వహించడం జరిగినదని బీసీ జేఏసీ చైర్మన్ ముంజల బిక్షతి గౌడ్ పేర్కొన్నారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బందుకు వివిధ రాజకీయ పార్టీలు సంఘటితం తెలియజేస్తూ మద్దతుగా పాల్గొన్న అఖిలపక్ష నాయకులు మరియు వివిధ కుల సంఘాల నాయకులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్న బీసీ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు అన్ని రాజకీయ పార్టీలు ఇదే స్ఫూర్తితో మద్దతు ఇవ్వాలని ముంజల బిక్షపతి గౌడ్ పిలుపునిచ్చారు. గోవిందరావుపేట మల్లంపల్లి వెంకటాపూర్ పస్రా తాడ్వాయి ఏటూరు నాగారం మంగపేట మల్లంపల్లి వాజేడు అర్థ వెంకటాపూర్ కన్నాయిగూడెం అన్ని మండలాలలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బందు స్వచ్ఛందంగా నిర్వహించడం జరిగినదని ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా బందు విజయవంతం అయినదని బీసీ జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ ముంజల బిక్షపతి బంధు సందర్భంగా మాట్లాడుతూ అన్నారు.

# జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

**దీపావళి సామాగ్రి అమ్మే షాపు యజమానులు అన్ని అనుమతులు, జాగ్రత్తలు తీసుకొని ,సరసమైన ధరలకే అమ్మాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ అఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిది

మెదక్ జిల్లా ప్రజలకు దీపావళి పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. దీపావళి పండుగ ఉత్సాహంలో ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దీపావళి సామాగ్రి అమ్మే షాప్ యజమానులు అన్ని అనుమతులు, జాగ్రత్తలు తీసుకొని, కస్టమర్లకు సరసమైన ధరలకే అమ్మాలన్నారు. పటాకులు కాల్చేటప్పుడు పిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే పాల్గొనాలన్నారు. ఎర్రబట్టలు , సింథటిక్ వస్త్రాలు ధరించకుండా, పత్తి దుస్తులు ధరించడం మంచిదన్నారు. పటాకులు కాల్చే ప్రదేశం సమీపంలో నీరు, ఇసుక, బకెట్ లేదా తడి గుడ్డ వంటివి సిద్ధంగా ఉంచుకోవాలనీ సూచించారు. ప్రభుత్వ అనుమతి పొందిన నాణ్యమైన పటాకులనే వియోగించాలనీ తెలిపారు.

పటాకులు కాల్చేటప్పుడు పెట్రోలు, డీజిల్ వంటి దహన పదార్థాల దగ్గర వెళ్లకూడదనీ, పర్యావరణహిత పటాకులను ఉపయోగించడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు అని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అగ్ని ప్రమాదాలు, గాయాలు సంభవించినపుడు వెంటనే సమీప వైద్య కేంద్రాన్ని లేదా అగ్నిమాపక శాఖను సంప్రదించాలనీ సూచించారు. ఏదన్నా అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 101లేదా 8712699263 కు తెలియజేయాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
19-10-2025



# కానిస్టేబుల్ ప్రమోద్‌ను కత్తితో పొడిచి చంపిన పాత నేరస్థుడు

**పాత కేసుల్లో పరారీలో ఉన్న నిందితున్ని పట్టుకొని వస్తుండగా ఘటన**

**నిందితుడు రియాజ్ ను పట్టుకుంటే రూ. 50వేలు**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రాత్రి దారుణ ఘటన చోటు చేసుకుంది. నిజామాబాద్ నగరంలోని కిల్లా రోడ్ ప్రాంతానికి చెందిన రియాజ్ అనే పాత నిందితుడిని సిసిఎస్ ఎస్ఐ భీమ్రావు, కానిస్టేబుల్ ప్రమోద్ ఇద్దరు కలిసి శుక్రవారం ఖిల్లా రోడ్డులో పట్టుకొని యాక్టివా ద్విచక్ర వాహనం పై సిసిఎస్ పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారు. ఈ క్రమంలో వినాయక నగర్ ప్రాంతానికి రాగానే నిందితుడు రియాజ్ తన వద్ద ఉన్న కత్తితో కానిస్టేబుల్ ప్రమోద్ ను దారుణంగా పొడిచాడు. కత్తిపోటుతో తీవ్ర రక్తస్రావమైన సదరు కానిస్టేబుల్ మృతి చెందాడు. కానిస్టేబుల్ ను దారుణంగా కత్తి తో పొడిచిన అనంతరం నిందితుడు రియాజ్ అక్కడి నుంచి పరారయ్యాడు. నిందితుని కోసం పోలీసు బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. నిందితుడు ఆచూకీ తెలిసినవారు వెంటనే డయల్ 100 కు లేదా దగ్గరలోని పోలీసులకు సమాచారం ఇవ్వగలరు పోలీసు అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య శుక్రవారం రాత్రి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రమోద్ మృతదేహాన్ని పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఏది ఏమైనా పటికి పోలీసు శాఖ ఒక కుటుంబ సభ్యున్ని కోల్పోయిందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హత్యకు పాల్పడిన నిందితుడు రియాజ్ ను పట్టుకొని చట్టపరంగా తగిన శిక్ష విధిస్తామని సిపి వెల్లడించారు. రియాజ్ ఆచూకీ కోసం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ రేట్ 8 బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలకు పంపిందన్నారు. అదేవిధంగా నిందితుని ఆచూకీ తెలిపిన అతన్ని పట్టుకున్న 50వేల రూపాయల నగదు ను అందజేస్తామని వెల్లడించారు.

# రామప్పను సందర్శించిన టాంజనియా దేశస్తులు



టైమ్స్ అఫ్ వార్త -ములుగు

మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని శనివారం హైదరాబాదులోని ఎం సి హెచ్ ఆర్ డి లో ప్రొఫెసర్, కోర్స్ డైరెక్టర్ డాక్టర్ రావులపాటి మాధవి ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న టాంజనియా దేశానికి 30 మంది మిడ్ లెవెల్ సివిల్ సర్వెంట్ అధికారులు రామప్ప దేవాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టత, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువు ను సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎం సి హెచ్ ఆర్ డి, విసిట్ కోఆర్డినేటర్ నంద కిషోర్, రవి, సాయిక్రిష్ణ, దేవాదాయ, పురవస్తు, టూరిజం సిబ్బంది, టూరిజం పోలీస్ లు ఉన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని అభినందించాలి**

**ప్రతిపక్షాల రాద్ధాంతం సరికాదు**

**అగ్రవర్ణాల కుట్రలను తిప్పి కొట్టాలి**

**లక్ష్మీదేవిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు చెవుల జనకరాజు**

టైమ్స్ అఫ్ వార్త - ములుగు



బీసీ లకు 42% రిజర్వేషన్ అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉండగా ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని లక్ష్మీదేవి పేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెవుల జనకరాజు అన్నారు. బంద్ కార్యక్రమంలో భాగంగా అన్ని విద్య, వ్యాపార వాణిజ్య సంస్థల బంద్ కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన చేసి బీసీ లు అత్యది కులు గా తేల్చి రిజర్వేషన్ అమలుకు శ్రీకారం చుట్టింది. జనాభాలో 42%బీసీ లు ఉన్నారని అదే ప్రాతిపదికన రిజర్వేషన్ అమలు చేసిందని అన్నారు. సామాజికంగా ఆర్థికంగా బీసీలు వెనుకబడ్డారని, అగ్రవర్ణాలవెనుక నెట్టబడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. కొంత గిట్టని అగ్రవర్ణ కులాలు కోర్ట్ లో దావా వేయగా బీసీ రిజర్వేషన్ కోర్ట్ దిక్కరించిందని తెలిపారు. మా కు (బీసీ లకు ) న్యాయం జరగాలని అన్నారు.ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ దక్కాలని, లేదంటే రాబోయే రోజుల్లో ఉధృతంగా పోరాటాలకు సిద్ధం కావాలని జనకరాజు పిలుపునిచ్చారు.

# బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం

**మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్**

**కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో అడ్డంకులు సృష్టిస్తున్న కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసుకొచ్చినప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీలు వ్యతిరేకించలేదని, మిగతా కులాలు కూడా బీసీ రిజర్వేషన్లు బలపరచాలని కోరారు. అన్ని పార్టీలు మద్దతిచ్చినా రిజర్వేషన్ల పెంపును అడ్డుకోవడం అన్యాయమన్నారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. అనేక ప్రజావ్యతిరేక బిల్లులను ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నా, చట్టాలు చేస్తున్న మోడీ ప్రభుత్వం, బీసీ బిల్లును ఎందుకు చట్టబద్ధం చేయడం లేదని ఆగ్రహించారు. రాష్ట్రంలోని 56% పైగా బీసీ జనాభాకు 42 శాతం రిజర్వేషన్లు కూడా దక్కకుండా చేయాలని ప్రయత్నం చేయడం అన్యాయమన్నారు. వెంటనే బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. బీసీలకు రిజర్వేషన్ల పెంపు అమలయ్యే (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా నాయకులు కిషన్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి. గోదావరి, కే. సంధ్యారాణి, పీ.డీ.ఎస్.యు జిల్లా కార్యదర్శి కే. గణేష్, టియుసిఐ జిల్లా నాయకులు విటల్, లింగం, గంగాధర్, నాయకులు సునంద, నర్సక్క, మహిపాల్, అమూల్య, రమేష్, నారాయణ, మహేష్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లకు 42% రిజర్వేషన్లను ఇవ్వాలి

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్**

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బీసీ లకు రాష్ట్రంలో అన్ని రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బంద్ లో భాగంగా నిజామాబాద్ నగరంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ద్వారకానగర్ నుండి బస్టాండ్, రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల పాపయ్య మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా బీసీలు అత్యధిక జనాభా ఉండి కూడా రిజర్వేషన్ ఫలాలను అందుకోలేకపోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 9 ను స్వాగతిస్తున్నామని, గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉన్న బీసీ బిల్లును ఆమోదించాలని, కేంద్ర ప్రభుత్వం బిల్లులను అడ్డుకోవటం సరైంది కాదని, బీసీ లు అందరూ బీజేపీ ద్వంద వైఖరికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య, సిపిఐ ఎంఎల్ నగర కార్యదర్శి నీలం సాయిబాబా, ఐఎఫ్టియు నగర అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున్, శివకుమార్, నగర కమిటీ సభ్యులు రమేష్, సత్యం, మోహన్, నర్సింగ్ రావు, పి డి ఎస్ యూ నాయకులు జన్నారపు రాజేశ్వర్, మనోజ్, సాయి కిరణ్, ప్రసాద్,రైతు కూలి సంఘం నాయకులు చిన్నయ్య, ఎర్రన్న, పి వై ఎల్ నాయకులు బండమీద నర్సయ్య, భాస్కర్ తదితదిరులు పాల్గొన్నారు.

# చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బంద్ నిరసన



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాలు 2025 తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. బిసి సంఘాలకు మద్దతుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు తెలపడంతో.. చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు చింతకాని మండలం కేంద్రంలోని కిరాణా దుకాణాలన్ని, వివిధ షాపులను బంద్ చేపిస్తూ...బీసీ సంఘాల వారికి మద్దతుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, జోన్ ఇన్చార్జిలు,గ్రామ శాఖ అధ్యక్షులు, గౌడ, యాదవ, సాకలి, సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దారుణ ఘటన

**కానిస్టేబుల్ ప్రమోద్ ను కత్తితో పొడిచి చంపిన పాత నేరస్థుడు**

**పాత కేసుల్లో పరారీలో ఉన్న నిందితున్ని పట్టుకొని వస్తుండగా ఘటన**

**నిందితుడు రియాజ్ ను పట్టుకుంటే రూ. 50వేలు**




హంతకుడు రియాజ్ ను పట్టుకుంటే రూ.50వేల నగదు ప్రకటించిన నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్



హత్యకు గురైన సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రాత్రి దారుణ ఘటన చోటు చేసుకుంది. నిజామాబాద్ నగరంలోని కిల్లా రోడ్ ప్రాంతానికి చెందిన రియాజ్ అనే పాత నిందితుడిని సిసిఎస్ ఎస్ఐ భీమ్రావు, కానిస్టేబుల్ ప్రమోద్ ఇద్దరు కలిసి శుక్రవారం ఖిల్లా రోడ్డులో పట్టుకొని యాక్టివా ద్విచక్ర వాహనం పై సిసిఎస్ పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారు. ఈ క్రమంలో వినాయక నగర్ ప్రాంతానికి రాగానే నిందితుడు రియాజ్ తన వద్ద ఉన్న కత్తితో కానిస్టేబుల్ ప్రమోద్ ను దారుణంగా పొడిచాడు. కత్తిపోటుతో తీవ్ర రక్తస్రావమైన సదరు కానిస్టేబుల్ మృతి చెందాడు. కానిస్టేబుల్ ను దారుణంగా కత్తితో పొడిచిన అనంతరం నిందితుడు రియాజ్ అక్కడి నుంచి పరారయ్యాడు. నిందితుని కోసం పోలీసు బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. నిందితుడు ఆచూకీ తెలిసినవారు వెంటనే డయల్ 100 కు లేదా దగ్గరలోని పోలీసులకు సమాచారం ఇవ్వగలరు పోలీసు అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య శుక్రవారం రాత్రి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రమోద్ మృతదేహాన్ని పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఏది ఏమైనా పటికి పోలీసు శాఖ ఒక కుటుంబ సభ్యున్ని కోల్పోయిందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హత్యకు పాల్పడిన నిందితుడు రియాజ్ ను పట్టుకొని చట్టపరంగా తగిన శిక్ష విధిస్తామని సిపి వెల్లడించారు. రియాజ్ ఆచూకీ కోసం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ రేట్ 8 బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలకు పంపిందన్నారు. అదేవిధంగా నిందితుని ఆచూకీ తెలిపిన అతన్ని పట్టుకున్న 50వేల రూపాయల నగదు ను అందజేస్తామని వెల్లడించారు.

# "కాంగ్రెస్ సేవాదారులకే ప్రాధాన్యత"

**కర్ణాటక ఎమ్మెల్యే, ఏఐసీసీ పరిశీలకుడు రిజ్వాన్ అర్షద్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ సేవాదారులకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని కర్ణాటక ఎమ్మెల్యే, ఏఐసీసీ పరిశీలకుడు రిజ్వాన్ అర్షద్ అన్నారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో డిచ్పల్లి ధర్పల్లి లో నిర్వహించిన సంఘటన శ్రీజన్ అభియాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి కనీసం ఐదు సంవత్సరాలుగా నిష్కళంకంగా సేవలందించిన, ప్రజలతో కలసి పనిచేసే కార్యకర్తకే జిల్లా అధ్యక్ష పదవి దక్కేలా చర్యలు తీసుకుంటాం అన్నారు. గ్రామాల వారీగా, మండలాల వారీగా కార్యకర్తల అభిప్రాయాలు సేకరించి ఏఐసీసీకి పంపిస్తామని తెలిపారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో ఈ నియామక ప్రక్రియ జరుగుతోందన్నారు. బీజేపీ పాలనలో రైతులు, మైనార్టీలు, బలహీన వర్గాలు నష్టపోయారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి పార్టీ విజయాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్లమెంటరీ అబ్జర్వర్ బల్మూరి వెంకట్ నర్సింగ్ రావు, మాజీ మేయర్ పరిజతం రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, శేఖర్ గౌడ్, మునిపల్లి సాయి రెడ్డి, నగేష్ రెడ్డి, మారా చంద్రమోహన్ రెడ్డి, వేణు యాదవ్ తో పాటు పలు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

# చింతకాని మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో బంద్



టైమ్స్ వార్త చింతకాని

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి అంటూ చింతకాని మండల కేంద్రంలోని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రశాంతంగా బంద్ నిర్వహించారు.ఈ కార్యక్రమంల. కాంగ్రెస్ నాయకులు, టిడిపి నాయకులు, ఇరు పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు,పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999


జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
19-10-2025
9

# ఎడపల్లి మండలంలో బీసీ బంద్ విజయవంతం

### పశాంతంగా ముగిసిన నిరసన...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఎడపల్లి మండలంలో నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా,శాంతియుతంగా, విజయవంతంగా ముగిసింది. బీసీ రిజర్వేషన్ల పెంపు, ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు, విద్యా రంగంలో రాయితీలు వంటి కీలక డిమాండ్లతో బీసీ సంఘాలు ఈ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ బంద్‌కు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలతో పాటు వివిధ ప్రజా సంఘాలు కూడా సంపూర్ణ సంఘీభావం తెలిపి బంద్‌లో చురుకుగా పాల్గొన్నాయి. ఎడపల్లి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లోని వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. దీనికి ప్రజలు, వ్యాపారులు పూర్తి సహకారం అందించారు. రవాణా వ్యవస్థపై స్వల్ప ప్రభావం తప్ప, సాధారణ ప్రజలకు పెద్దగా ఇబ్బంది కలగకుండా



ఈ బంద్ కొనసాగింది. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ అధికారులు పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీల నాయకులు, బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ...బంద్ సంపూర్ణంగా విజయవంత మైందని, ఇది బీసీల ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. బీసీలకు తగిన హక్కులు, న్యాయం అందేవరకు



పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ నాయుడు, కామప్ప, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కందగట్ల రాంచందర్,ఇతర బీజేపీ నాయకులు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీరాం, బీఆర్ఎస్ నాయకులు, ప్రజా సంఘాల నాయకుడు దల్లా సురేష్, బీసీ సంఘం నాయకులు సహా పలువురు పాల్గొన్నారు.

# సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో బీసీ బిల్లును అమలు చేయాలని డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

బీసీ జేఏసీ చేపట్టిని బంద్ నిరసనకు మద్దతుగా చింతకాని మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు మాట్లాడుతు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతంతో రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కోట్ల జనాభాలో సగం భాగం బీసీ జనాభా 56.3 శాతం మంది ఉన్నారు అలాంటి బీసీలకు అన్యాయం జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం మొండివైఖరితో బీసీ బిల్లు అమలు కాకుండా అడ్డుపడుతున్నది తక్షణమే రాష్ట్ర గవర్నర్ బీసీ బిల్ ఆమోదం తెలపాలని కేంద్ర ప్రభుత్వం తక్షణమే 9వ షెడ్యూల్ పొందుపరిచి రాష్ట్రపతితో ఆమోదంతో రాష్ట్ర గవర్నర్తో బీసీ బిల్లు అమలు చేయించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు మండలంలో తాసిల్దార్ ఎంపీడీవో కార్యాలయంలో వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి అబ్బురి మహేష్ మండల నాయకులు సింగారపు సత్యనారాయణ గోగుల ఆది కొల్లి రవి షేక్ దస్తగిరి గోనుగుంట్ల వెంకన్న గోగుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారులి

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిజెపి అడ్డుకుంది

### తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న



టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో బంధు ప్రశాంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో తీర్మానం చేశారని గుర్తు చేశారు. అయితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిసి 42% బిల్లును అడ్డుకోవడం అన్యా యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బుర్ర శ్రీనివాస్, కొండరాజు, సమిధాన్ అధ్యక్షులు మాచర్ల అనిల్ కుమార్, ముత్యాల వెంకన్న,గుండ గాని మహేందర్, కటకం వెంకటేశ్వర్లు, వీరబోయిన రాములు, బొంకూరి నాగయ్య, బొంకూరి రమేష్,బత్తుల జలంధర్, కటకం సూరయ్య, బొంకురి రవి, మట్టపల్లి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు

# మూడు రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)..

పాటించారని తెలిపారు. 135 బీసీ కులసంఘాలు, ఆర్టీసీ ఉద్యోగులు సహా ప్రతి ఒక్కరూ బీసీ బంద్‌లో పాలుపం చుకున్నారని తెలిపారు. ఈ విజయాన్ని తెలంగాణ సకలజనులకు అంకితం చేస్తున్నామని ప్రకటించారు. బీసీలకు న్యాయమైన వాటా దక్కాలనే బలమైన సంకేతాన్ని ఈ బంద్ ద్వారా పాలకులకు ఇచ్చామని తెలిపారు. బంద్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వ్యాపారులు, ఇతర అన్నివర్గాల ప్రజలు బీసీల కోసం మద్దతుగా నిలిచారని కొనియాడారు. సమావేశంలో బీసీ నేతలు గుజ్జ కృష్ణ, నీల వెంకటేశ్, భరత్‌కుమార్, కాంకోటి, రామ్‌దేవ్, బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు బర్కత్‌పుర ఆర్టీసీ డిపో ఎదుట బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేత గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి ఆర్ కృష్ణయ్య మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల కోటాను సాధించే వరకు పోరాటాలను అపేది లేదని, రానున్న రోజుల్లో ఉధృతం చేస్తామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ తదితరులున్నారు.

# ముగిసిన వైన్స్ టెండర్లు..!

(మొదటి పేజీ తరువాయి)..

దరఖాస్తులు 4,613 మా త్రమే వచ్చాయి. జిల్లాలో మొత్తం 154 వైన్ షాప్‌లు ఉండగా గత ఏడాది 7057 దరఖా స్తులు వచ్చాయి. అయితే ఈ సారి అదే రెండు సంవత్సరాల గడువుతో పాటు రూ.3 లక్షల రు సుము పెంచడంతో వ్యాపారులు పెద్దగా ఆసక్తి చూపలేదు. శనివారం నాటికి సాధ్యమైనంత వరకుఎక్కువగావేయటంతోఒక్కరోజేదరఖాస్తులు వచ్చాయి.

# ఆర్టీసీ బస్సు ప్రమాదానికి ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం...

### బీసీ సంఘం నేత గోలి లక్ష్మణ్.....



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

శనివారం నాడు జరిగిన ప్రమాదం కు ఉన్నతాధికారులే కారణమని భావిస్తున్నాను. ఎందుకనగా అవుట్సోర్సింగ్ విధానంతో ఎలాంటి ట్రైనింగ్ లేకుండా వారికి ఎక్కువ అనుభవం లేకపోవడం ట్రాక్టర్ నడిపించిన డ్రైవర్లను తక్కువ జీతంకు వస్తున్నారని తీసుకొని ఆర్టీసీ పరువు తీయడమే కాకుండా ప్రజల ప్రాణాలతో కండక్టర్ ల ప్రాణాలతో చెలగాటం ఆడడం జరుగుతుంది. దీనిని పూర్తిగా ఖండిస్తున్నాం. అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి, రెగ్యులర్ డ్రైవర్, కండక్టర్, మెకానిక్ రిక్రూమెంట్ చేయాలని ఆర్టీసీ ఉన్నతాధికారులను కోరడం జరుగుతుంది. లేకపోతే ఇలాంటి ప్రమాదాలు మునుముందు చవిచూడవలసిన అవసరం ఉంటుంది. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు కండ్లు తెరిచి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం మంచిది కాదని భావిస్తున్నట్లు బాన్సువాడ డిపో బీసీ సంఘం నాయకులు గోలి లక్ష్మణ్ ఒక ప్రకటన లో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా శ్రీ ధన్వంతరి జయంతి వేడుకలు..

### నివాళులు అర్పించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

### ఆయుర్వేద వైద్యరంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివి..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

శ్రీ ధన్వంతరి జయంతి సందర్భంగా 124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో నాయి బ్రాహ్మణ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన ధన్వంతరి జయంతి వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ధన్వంతరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మొదటి ఆయుర్వేద వైద్యుడు ధన్వంతరి అని అన్నారు. వ్యాధుల నివారణకు ధన్వంతరి ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్యరంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, శ్రీనివాస్, యాదగిరి, వెంకటేష్, సతీష్, స్వామి, పోచయ్య, రాజ్ కుమార్, మల్లేష్, కృష్ణ, నాగేష్, శ్యామ్, భాస్కర్, దశరథ్, తదితరులు పాల్గొన్నారు..

# సీతంపేటలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీసీ బంద్



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాలు 2025 తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. బిసి సంఘాలకు మద్దతుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు తెలపడంతో..చింతకాని మండలం లో ని సీతంపేటలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొత్తపెల్లి బసవయ్య మరియు మాజీ విద్య కమిటీ చైర్మన్ నాగమల్లేశ్వరరావు కోశాధికారి లింగయ్య సీతంపేట గ్రామం కాంగ్రెస్ పార్టీ ఆర్థిక శాఖ నర్సింగుల చిన్న బిక్షమయ్య బూర చిన్న వీరబాబు కంచర్ల పూర్ణ అధర్యంలో ఈరోజు స్కూల్,బంద్ చేపిస్తూ...బీసీ సంఘాల వారికి మద్దతుగా నిలిచారు

# “బీసీ బందు విజయవంతం”




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ బీసీ సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ రోడ్లన్నీ తిరుగుతూ బీసీ నినాదాలు చేస్తూ బందును విజయవంతం చేశారు. జస్టిస్ ఫర్ బంద్ పేరుతో రాష్ట్ర బీసీ జేఏసీ బందుకు పిలుపునివ్వడంతో వివిధ నిరసన కార్యక్రమాలు చేపట్టి ధర్నా చౌక్ లో నిరసన చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకుల దీక్ష స్థలికి చేరుకొని వారికి తమ మద్దతు తెలిపారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశవేణు, నరాల రత్నాకర్, టిఆర్ఎస్ నగర అధ్యక్షుడు సీర్పరాజు, బి ఎల్ పి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్, మహిళా రాష్ట్ర నాయకురాలు సబ్బని లత, మాల మహానాడు నాయకులు గైని గంగారం, దేవిదాస్, సిపిఐ ఎంఎల్ నాయకులు వనం కృష్ణ, సుధాకర్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతి రావు, ప్రజా హక్కుల సంఘం నాయకులు భాస్కర్, పిడిఎస్యు నాయకులు గణేష్, విషాదరన్ మహరాజ్ సంస్థ నాయకులు ప్రేమ్ కుమార్, బహుజన బీసీ రాజ్యాధికార సమితి పార్టీ నాయకులు బాసరాజేశ్వర్ నాగయ్య నామాల శంకర్. బీసీ సంక్షేమ సంఘం బంధు విజయానికి కృషి చేసిన వారిలో నరాల సుధాకర్, బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, పోల్కం గంగాకిషన్, కరిపె రవీందర్, మాడవేడి వినోద్ కుమార్, దర్శనం దేవేందర్, శంకర్, శ్రీలత బగ్గలి, అజయ్, విజయ్, చంద్రకాంత్, బసవరాజు కోడూరు స్వామి, బాలన్న, చైతన్య తంగళ్ళపల్లి శ్రీనివాస్, ఆర్టీసీ శ్రీనివాస్, ఆర్టీసీ నరసయ్య, చంద్రం, మోహన్, జయ, రుక్మిణి, సత్యనారాయణ, సురేందర్, దేశాయ్ గంగాధర్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బీసీ బంద్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఈరోజు చింతకాని మండలం నాగులవంచ మెయిన్ సెంటర్లో ఖమ్మం టు బోనకల్ ప్రధాన రహదారిపై బీసీలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాబోయే స్థానిక ఎలక్షన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి పదవి రెండు సంవత్సరాలు గడుస్తున్న కూడా 42% రిజర్వేషన్లు కల్పించడంలో విఫలమయ్యారని, తక్షణమే 42% రిజర్వేషన్లు బీసీలుకు అమలు చేసి, ఎలక్షన్ నిర్వహించాలని బిజెపి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు డిమాండ్ చేశారు. అందులో భాగంగా నాగులవంచ,పందిళ్ళపల్లి ప్రధాన కూడలలో స్థానిక వ్యాపార సంబంధిత షాపులను స్వచ్ఛందంగా బందుకు పిలుపు ఇవ్వడంతో దుకాణదారులు స్వచ్ఛందంగా సహకరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండా గోపి, చిర్ర ఉపేందర్, బిజెపి జిల్లా నాయకులు మద్దినేని వెంకటేశ్వర్లు, నాగ చారి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీంద్ర, మరియు బిజెపి ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గోదా మంగయ్య, సత్యమూర్తి, తాతరావు, ఎల్లయ్య, హరికృష్ణ, పిచ్చరావు నాగేశ్వరరావు. పాలుగోన్నారు.

# బాణాపురంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీసీ బంద్ నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త బాణాపురం



ఈరోజు తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని ఉద్దేశంతో చేపట్టిన ధర్నాను ముదిగొండ మండలం లోని బాణాపురం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఉన్న పూర్ణచంద్ర రావు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు మరికంటి వెంకటేశ్వర్లు, మేడి సుధాకర్,మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గుండాల వెంకటప్పయ్య, మండల ఎస్టీ మొదటి జోన్ ఇంచార్జ్ భుఖ్య ధర్మానాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండు వెంకట్,మాజీ సర్పంచ్ ఆవుల రామ లక్ష్మారెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు మరికంటి వీరబాబు, ముదిగొండ యూత్ సెక్రెటరీ బిందు లక్ష్మణ్, సూర్య నాయక్, మాజీ వార్డ్ నెంబర్ సభ్యులు బెందు దాసు, బెందు వెంకటరమణ, సురుగు సత్యనారాయణ, బండ్ల రామారావు, మరికంటి గోపయ్య, తదితరులు పాల్గొని నిరసన తెలియజేయడం జరిగింది.

# బీసీలపై జాతీయ పార్టీలది కపట ప్రేమ

(మొదటి పేజీ తరువాయి)..

వేస్తూ వస్తున్నది. గడిచిన 35 ఏళ్ళల్లో ఈ దేశాన్ని కాంగ్రెస్ 15 ఏళ్లు, బిజెపి 17 ఏళ్లు పాలిస్తే ఏనాడు ఈ రెండు పార్టీలకు బీసీలు గుర్తుకు రాలేదు. కానీ ఇప్పుడు రెండు జాతీయ పార్టీలు బీసీలపై కపట ప్రేమతో నటిస్తున్నాయని హరీశ్‌రావు తెలిపారు.కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఉండాలని 2005లోనే కోరిన దేశంలోనే ఏకైక నేత కేసీఆర్. రిజర్వేషన్లు పెంచాలని రెండుసార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపారు. స్వయంగా ప్రధానిని కలిసి విజ్ఞప్తిచేశారు. అయినా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చలనం రాలేదు. ఇప్పటికీ రిజర్వేషన్లు పెంచలేదు, బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయలేదు. రాహుల్ గాంధీ పార్లమెంట్లో ప్రైవేట్ మెంబర్ బిల్లు ఎందుకు పెట్టడం లేదు? కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌తో పాటు మిగతా బీజేపీ ఎంపీలు ఎందుకు కేంద్రంపై ఒత్తిడి తేవడం లేదు? రాజకీయ లబ్ధి పొందేందుకు ఇప్పుడు ఒకరిని మించి ఇంకొకరు నటిస్తున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999